# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి
తెలంగాణ ✆ 8099779988
ఆంధ్రప్రదేశ్ ✆ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 212 గురువారం 8 ఫిబ్రవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




# పైసా వసూల్

## రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా

- రక్తంతో చెలగాటం ఆడుతున్న కొంత మంది కేటుగాళ్లు
- బ్లాక్ మార్కెట్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ప్లాస్మాను అక్రమంగా కొనుగోలు
- లక్షలు సంపాదిస్తున్నా కేటుగాళ్లు
- అడ్డగోలుగా జరుగుతున్న హ్యూమన్ ప్లాస్మా దందాకు డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారుల చెక్

*తెలంగాణలో మెడికల్ మాఫియా రెచ్చిపోతోంది. కొంత మంది కేటుగాళ్లు రక్తంతో చెలగాటం ఆడుతున్నారు. బ్లాక్ మార్కెట్ లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ప్లాస్మాను అక్రమంగా కొనుగోలు చేసి లక్షలు సంపాదిస్తున్నారు. మనుషుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియా పై ఉక్కు పాదం మోపుతున్నారు డ్రగ్ కంట్రోల్ అధికారులు. హైదరాబాద్‌లో అడ్డగోలుగా జరుగుతున్న హ్యూమన్ ప్లాస్మా దందాకు డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు చెక్ పెట్టారు. గత కొన్నేళ్ల నుండి గుట్టుచప్పుడు కాకుండా మూసాపేట్ లో హీమో సర్విస్ ల్యాబోరేటరీస్‌లో డీసీప తనిఖీలు నిర్వహించి భారీగా హిమాన్ ప్లాస్మా బ్యాగుల గుర్తించి, సీరం సైతం నిల్వలను సీజ్ చేశారు. ఒక యూనిట్ రూ.700కు కొని, రూ.3,800కు ముఠా అమ్ముతున్నట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించారు.*

-3లో





# కేసీఆర్‌లో భయం మొదలైంది

- తప్పు చేసిన వాడు ఎప్పుడూ బయపడుతాడు..
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ పరువు కోసం తాపత్రయ పడుతున్నారు
- రాష్ట్ర నీటి వాటను బీఆర్ఎస్ ప్రభుత్వం వదిలిపెట్టింది
- కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ ప్రభుత్వం తలొగ్గింది.

వాస్తవ నేస్తం, హైదరాబాద్

తప్పు చేసిన వాడు ఎప్పుడూ బయపడుతాడు.. ఇప్పుడు మాజీ సీఎం కేసీఆర్‌లో భయం మొదలైందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ పరువు కోసం తాపత్రయ పడుతున్నారని మండిపడ్డారు. బుధవారం జూపల్లి మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్ర నీటి వాటను బీఆర్ఎస్ ప్రభుత్వం వదిలిపెట్టింది. -మిగతా3లో

# దాడులు చేస్తే..



- ఆర్టీసీ సిబ్బందిపై దాడులు చేస్తే ఇక ఉపేక్షించం
- ఇక నుంచి రౌడీ షీట్‌లు కేసులు తెరుస్తాం"
- మహాలక్ష్మీ స్కీం ప్రకటన అనంతరం.. పరిస్థితులు మరింత ఘోరం
- ఉద్యోగులకు ధైర్యం చెప్పే పనిలో ఆ సంస్థ ఎండీ
- టీఎస్ఆర్టీసీ అండగా ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా
- ఇక నుంచి ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే తీవ్రమైన కఠిన చర్యలు

వాస్తవ నేస్తం, హైదరాబాద్

తెలంగాణ రోడ్డు రవాణ సంస్థ సిబ్బందిపై జరుగుతున్న వరుస దాడులు.. ఆ సంస్థ ఉద్యోగుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. మహాలక్ష్మీ స్కీం ప్రకటన అనంతరం.. పరిస్థితులు మరింత ఘోరంగా మారాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు ధైర్యం చెప్పే పనిలో ఉన్నారు ఆ సంస్థ ఎండీ వీసీ సజ్జనార్. మొన్నీమధ్య ఫరూక్‌నగర్ డిపో బస్సులో డ్రైవర్, కండక్టర్‌లపై జరిగిన దాడిని ఆయన ఖండించిన సంగతి తెలిసిందే. తాజాగా గాయపడిన ఆ సిబ్బందిని -మిగతా3లో



# శరద్ పవార్ కొత్త పార్టీ

- ఎన్‌సీపీ శరద్ చంద్రపవార్ పార్టీగా నామకరణం
- కొత్త పార్టీ పేరును ఈసీ ఖరారు
- ప్రస్తుతం ఆయనకు 12మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉన్నట్లు సమాచారం.
- గతేడాది ఎన్సీపీ నుంచి చీలిపోయి మెజార్టీ ఎమ్మెల్యేలతో కలిసి షిండే-బీజేపీ సర్కారుకు మద్దతు పలికిన అజిత్ పవార్



# వై నాట్ 17

- 18న అభ్యర్థుల ప్రకటన?
- ఈ నెల 20 నుంచి ఎంపీ స్థానాల పరిధిలో రథయాత్రలకు బీజేపీ నిర్ణయం

వాస్తవ నేస్తం, హైదరాబాద్

రాష్ట్రంలో మిగతా రాజకీయ పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించడం ద్వారా లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగాలని బీజేపీ నాయకత్వం యోచిస్తోంది. లోక్‌సభ ఎన్నికల కసరత్తు పూర్తిచేసి ఈ నెల 18న అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 16, 17, 18 తేదీల్లో ఢిల్లీలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశాలప్పుడు పార్టీ పార్లమెంటరీ బోర్డు భేటీ కానున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఈ సందర్భంగానే లోక్‌సభ అభ్యర్థులను ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల ఎంపికలో జరిగిన ఆలస్యం లోక్‌సభ ఎన్నికలకు జరగకుండా అభ్యర్థులను ముందే ప్రకటిస్తామని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గతంలో హామీ ఇచ్చారు. ఇందుకు తగ్గట్లుగానే త్వర లో అభ్యర్థులను ఖరారు చేస్తామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. ఈ నేపథ్యంలో వివిధ సర్వేలు, ఇతర అంశాల ఆధారంగా అభ్యర్థుల ఎంపికకు కసరత్తు ఊపందుకున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 20 నుంచి 17 ఎంపీ సీట్ల పరిధిలో రథ (బస్సు) యాత్రలకు జాతీయ నాయకత్వం నిర్ణయించింది. ఈ యాత్రలను మొదట ఈ నెల 10 నుంచి -మిగతా3లో



# జగన్, కేసీఆర్ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారు

వాస్తవ నేస్తం, హైదరాబాద్

ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వారిద్దరు కలిసి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్, జగన్ ఏకాంత చర్చలు జరిపినప్పుడల్లా అక్రమ ప్రాజెక్టుల గురించి మాట్లాడుకున్నారని ఆరోపించారు. కృష్ణా జలాల్లో ఏపీకి 500 టీఎంసీలు ఇవ్వాలని కేసీఆర్ చెప్పలేదా? అని ప్రశ్నించారు. కృష్ణా నదిపై ఏపీ అక్రమ -మిగతా3లో

# ఆస్ట్రేలియా పార్లమెంట్ చరిత్రలో తొలిసారి..
# సెనేటర్‌గా భగవద్గీతపై ప్రమాణం!

బ్రిటన్ పార్లమెంట్‌లో ప్రధానిగా రిషి సునాక్ భగవద్గీతపై ప్రమాణం చేయడం భారతీయులకు ఎంతో గర్వంగా అనిపించింది. వలస పాలనతో మన దేశాన్ని పాలించిన ఆంగ్లేయుల దేశంలో మన భారత సంతతి వ్యక్తి రిషి సునాక్ ప్రధాని అవ్వడం, మన హిందూమత గ్రంథం భగవద్గీతపై ప్రమాణం చేయడం ప్రతీ భారతీయుడిని భావోద్వేగానికి గురి చేసింది. అలా చేసిత తొలి యూకే ప్రధానిగా రిషి సునాక్ అందరీ దృష్టిని ఆకర్షించారు కూడా. మళ్లీ అదే తరహాలో ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమయ్యింది. అంతేగాదు ఆస్ట్రేలియన్ పార్లమెంట్ చరిత్రలోనే తొలిసారి ఓ చారిత్రక ఘట్టానికి వేదికయ్యింది. అదేంటంటే.. ఆస్ట్రేలియా పార్లమెంట్ చరిత్రలో తొలిసారిగా ఓ అపూర్వ ఘట్టం ఆవిష్కృతమయ్యింది. భారత సంతతికి చెందిన బారిస్టర్ వరుణ్ ఘోష్.. ఆస్ట్రేలియా పార్లమెంటు సాక్షిగా భగవద్గీతపై ప్రమాణం చేశారు. ఆస్ట్రేలియన్ పార్లమెంట్ చరిత్రలో ఈ ఘటన సాధించిన తొలి సభ్యుడిగా చరిత్ర సృష్టించారు. హిందువుల పవిత్ర గ్రంథం భగవద్గీత. ఇప్పటికీ మన కోర్టుల్లో దీనిపైనే ప్రమాణం చేస్తారు. మన చట్ట సభల్లో భగవంతుని సాక్షిగా, మనస్సాక్షిగా మన ప్రజాప్రతినిధులు ప్రమాణం చేస్తుంటారు. కానీ, ఆస్ట్రేలియన్ పార్లమెంటులో మన పవిత్ర గ్రంథంపై భారతీయ సంతతికి చెందిన సెనేటర్(ఎంపీ) ప్రమాణం చేసిన తొలి ఆస్ట్రేలియన్ సెనేటర్‌గా చరిత్ర సృష్టించారు. లెజిస్లేటివ్ అసెంబ్లీ, లెజిస్లేటివ్ కౌన్సిల్ ఫెడరల్ పార్లమెంట్ సెనేట్‌లో పశ్చిమ ఆస్ట్రేలియాకి ప్రాతినిథ్యం వహించేందుకు వరుణ్ ఘోషను ఎంపిక చేశాయి. ఈ మేరకు ఆస్ట్రేలియన్ విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ వరుణ్ ఘోష్‌కి స్వాగతం పలుకుతూ ట్విట్టర్‌లో..పశ్చిమ ఆస్ట్రేలియా సరికొత్త సెనేటర్ వరుణ్ ఘోష్‌కి స్వాగతం. సెనేటర్ భగవద్గీతపై ప్రమాణం చేసిన తొలి ఆస్ట్రేలియన్ సెనేటర్ మీరు. తొలిసారిగా ఓ వ్యక్తి




సరికొత్త అధ్యయానికి తెరతీసినప్పుడూ అతనే చివరి వారు కాదని గుర్తుంచుకోవాలి. సెనేటర్ ఘోష్ పశ్చిమ ఆస్ట్రేలియన్ల బలమైన గొంతుకగా ఉంటారని నమ్ముతున్నా. అని పేర్కొన్నారు పెన్నీ వాంగ్. ఇక ఆస్ట్రేలియన్ ప్రధాన మంత్రి ఆంథోని అల్బనీస్ కూడా ట్విట్టర్‌లో పశ్చిమా ఆస్ట్రేలియా సరికొత్త సెనేటర్ వరుణ్ ఘోష్‌కి స్వాగతం. మీరు పార్లమెంటు సభ్యుడిగా ఉండటం అద్భుతంగా ఉంది. అని అన్నారు.

పెర్త్‌లో నివాసం ఉండే వరుణ్ ఘోష్ వృత్తి రీత్యా న్యాయవాది. అతను వెస్టర్న్ ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయం నుంచి ఆర్ట్స్ అండ్ లాలో డిగ్రీని పొందాడు. క్రేం బ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రంలో కామన్వెల్త్ స్కాలర్‌కూడా. అతను వాషింగ్టన్ డీసీలో ప్రపంచబ్యాంకు సలహదారుగా, న్యూయార్క్ ఫైనాన్స్ అటార్నీగా బాధ్యతలు నిర్వహించారు. ఆస్ట్రేలియాలోని లేబర్ పార్టీలో చేరడంతో అతని రాజకీయ జీవితం పెర్త్‌లో ప్రారంభమయ్యింది. ఇక వరణ్ ఘోష్ మాట్లాడుతూ..తాను మంచి విద్యను అభ్యసించడం వల్లే అధికారాన్ని పొందగలిగాను కాబట్టి నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండాలని గట్టిగా విశ్వసిస్తాను అని చెప్పారు. కాగా, అనారోగ్య కారణాలతో పదవీ విరమణ చేయబోతున్న సెనేటర్ పాట్రిక్ డాడ్సన్ స్థానంలో వరుణ్ ఘోష్ సెనేటర్‌గా ఎంపికయ్యారు. 17 ఏళ్ల వయసులోనే వరుణ్ ఘోష్ లేబర్ పార్టీలో చేరారు. భారతీయ – ఆస్ట్రేలియన్ బారిస్టర్ అయిన ఘోష్ గతవారం లేబర్ పార్టీ అధికారికంగా కీలక పాత్రకు ఎంపిక చేసింది.

# ‘వీసా లేకుండా ఎంట్రీ’
# ఇరాన్ నాలుగు షరతులు ఇవే..

ప్రపంచంలోని కొన్ని దేశాలకు వెళ్లాలంటే వీసా తప్పనిసరి, మరికొన్ని దేశాలు వీసా లేకుండా.. షరతులతో అనుమతి కల్పిస్తాయి. ఈ జాబితాలో ఇప్పుడు ఇరాన్ చేరింది. ఇరాన్ వెళ్లాలనుకునే భారతీయులకు ఇది పెద్ద శుభవార్త. మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. భారతీయులకు వీసా మినహాయింపు కల్పించిన దేశాల వరుసలో ఇరాన్ చేరింది. దీంతో వీసా అవసరం లేకుండా 15 రోజులు ఇరాన్ దేశంలో పర్యటించడానికి ఢిల్లీలోని ఇరాన్ రాయభారి కార్యాలయం ఇటీవలే ప్రకటించింది. భారతదేశానికి మాత్రమే కాకుండా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, ఇండోనేషియా, జపాన్, సింగపూర్, మలేషియాతో సహా 32 ఇతర దేశాల కోసం వీసా-ఫ్రీ ప్రోగ్రామ్‌ను ఆమోదించింది.

ఇరాన్ దేశంలో పర్యాటక రంగాన్ని బాగా అభివృద్ధి చేయడానికి వీసా ఫ్రీ ప్రోగ్రామ్ ప్రారంభించినట్లు ఇరాన్ పర్యాటక మంత్రి ‘ఇజ్జతుల్లా జర్గామి’ వెల్లడించారు. దీని ద్వారా ప్రపంచంలోని చాలా దేశాల సందర్శకులు ఇరాన్ సందర్శిస్తారని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ కూడా ఆశాజనకంగా ఉంటుందని తెలిపారు.



**వీసా లేకుండా ఇరాన్ వెళ్లాలనుకునే వారికి షరతులు**

- సాధారణ పాస్‌పోర్ట్‌లను కలిగి ఉన్న వ్యక్తులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి వీసా లేకుండా ఇరాన్‌లోకి ప్రవేశించడానికి అనుమతిస్తారు. వీరు కేవలం 15 రోజులు మాత్రమే ఇరాన్ దేశంలో పర్యటించడానికి అర్హులు.
- వీసా ఫ్రీ అనేది కేవలం పర్యాటక ప్రయోజనాల కోసం ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌లోకి ప్రవేశించే వ్యక్తులకు మాత్రమే ప్రత్యేకంగా వర్తిస్తుంది.
- భారతీయులు 15 రోజుల కంటే ఎక్కువ కాలం ఇరాన్ దేశంలో పర్యటించాలనుకుంటే.. తప్పకుండా భారతదేశంలోని ఇరాన్ రాయబార కార్యాలయం నుంచి ప్రత్యేక వీసాలు పొందాల్సి ఉంటుంది.
- ఎయిర్ బోర్డర్ ఎంట్రీ అనేది వైమానిక సరిహద్దు ద్వారా దేశంలోకి ప్రవేశించే భారతీయ పౌరులకు ప్రత్యేకంగా

# యూసీసీ బిల్లుకు
# ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం

**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్ రాష్ట్రం చరిత్రాత్మక నిర్ణయానికి వేదికైంది. స్వాతంత్ర్యానంతరం దేశంలోనే ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయనున్న తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది. యూసీసీ బిల్లుకు ఆ రాష్ట్ర అసెంబ్లీ బుధవారం ఆమోదం తెలిపింది. దీంతో ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి సమక్షంలో అసెంబ్లీలోనే ఎమ్మెల్యేలంతా స్వీట్లు పంచుకుని సంబురాలు చేసుకున్నారు. తీవ్ర చర్చనీయాంశంగా మారిన.. ఉమ్మడి పౌరస్మృతి చట్టాన్ని అమలు చేయనున్న తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది. ఇక నుంచి ఆ రాష్ట్రంలో మతాలకు అతీతంగా పౌరులందరికీ ఒకే తరహా వివాహ, విడాకుల, భూమి, ఆస్తి, వారసత్వ చట్టాలు వర్తిస్తాయి. సహ జీవనంలో పుట్టిన పిల్లలకు కూడా చట్టపరమైన గుర్తింపును కల్పించడం... సహ జీవనాన్ని రిజిస్టర్ చేసుకోకపోతే 6 నెలల జైలు శిక్ష వంటి అంశాలను ఈ బిల్లులో పొందుపరిచారు. అలాగే.. షెడ్యూల్డ్ తెగలను బిల్లు పరిధి నుంచి తప్పించారు. ఇదిలా ఉంటే.. యూసీసీ బిల్లు రూపకల్పనలో అక్కడి బీజేపీ ప్రభుత్వం రాజకీయ విమర్శలు ఎదుర్కొంది. విపక్షాల ఆందోళనల నడుమే మంగళవారం ఆ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ ధామి దీన్ని ప్రవేశపెట్టారు. ఆపై గందరగోళ పరిస్థితుల నడుమ సభ వాయిదా పడగా.. చివరకు చర్చ జరిపిన అనంతరం ఓటింగ్ నిర్వహించగా.. ఆమోదం లభించింది.



స్వాతంత్ర్యానంతరం దేశంలోనే ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయనున్న తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది. దేశంలో.. గోవాలో పోర్చుగీసు పాలన నుంచి ఉమ్మడి పౌరస్మృతి ఉంది.

**రెండేళ్ల కసరత్తు తర్వాత..**

ఇదిలా ఉంటే.. యూసీసీని ఉత్తరాఖండ్ బీజేపీ 2022 ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో చేర్చింది. అధికారంలోకి రాగానే.. సీఎం పుష్కర్‌సింగ్ ధామి ఇందుకోసం ఓ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ రెండేళ్ల పాటు సుదీర్ఘ కసరత్తులు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 70కి పైగా సమావేశాలు నిర్వహించి 60వేల మందితో మాట్లాడింది. ఆన్‌లైన్‌లో వచ్చిన 2.33లక్షల సలహాలు, సూచనలను పరిశీలించింది. అనంతరం ముసాయిదాను రూపొందించి ఇటీవల సీఎంకు సమర్పించింది.

## అక్కడ మూతపడుతున్న బ్యాంకులు..



అగ్రరాజ్యం అమెరికాలో రికార్డ్ స్థాయిలో బ్యాంక్ శాఖలు మూత పడుతున్నాయి. అక్కడి బ్యాంకులు గత నెలలో ఒక్క వారంలో 37 బ్యాంచ్‌లను మూసివేయడానికి అనుమతి కోరాయి. మూసేస్తున్న బ్యాంచ్‌లలో మూడింట రెండు వంతులు బ్యాంక్ ఆఫ్ అమెరికా, టీడీ బ్యాంక్, కీబ్యాంక్ శాఖలే ఉన్నాయి. అమెరికాలో బ్రాంచ్‌లను మూసేస్తున్న బ్యాంకుల్లో బ్యాంక్ ఆఫ్ అమెరికా ముందు వరుసలో నిలిచింది. ఇది గత సంవత్సరం దాదాపు 160 శాఖలను మూసేసింది. 2024 మొదటి నెలలోనే 30 బ్రాంచ్‌లు మూసేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఈ ధోరణి ఇంతటితో తగ్గేలా కనిపించడం లేదు. యూఎస్ బ్యాంకుల నియంత్రణ సంస్థ ‘ఆఫీస్ ఆఫ్ ద కంప్ట్రోలర్ ఆఫ్ ద కరెన్సీ’ నుంచి సమాచారం ఆధారంగా జనవరి 21 నుంచి 27వ తేదీ వరకు మూత పడిన బ్యాంక్ బ్రాంచ్‌ల వివరాలను డైలీ మెయిల్ కథనం పేర్కొంది. అమెరికాలో ఏదైనా బ్యాంక్ బ్రాంచ్‌ను మూసివేయాలనుకున్నా లేదా కొత్తది ఏర్పాటు చేయాలనుకున్నా ఓసీసీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. యూఎస్ బ్యాంకుల నియంత్రణ సంస్థ ప్రకారం.. గత జనవరి నెలలో మొత్తం 139 షెడ్యూల్డ్ బ్యాంక్ బ్రాంచ్‌లు శాశ్వతంగా మూతపడ్డాయి. 2023లో నెలవారీ సగటు కంటే ఇది అధికం. మరో వారంలో 41 శాఖలు మూసివేస్తామని అమెరికన్ బ్యాంకులు గత నెలలోనే ప్రకటించాయి.

## శరద్ పవార్ కొత్త పార్టీ



ముంబై: శరద్ పవార్ కొత్త పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం తెలిపింది. కొత్త పార్టీ పేరును ఈసీ ఖరారు చేసింది. ఎన్‌సీపీ శరద్ చంద్రపవార్ పార్టీగా నామకరణం చేసింది. లోక్‌సభ ఎన్నికల వేళ.. రాజకీయ దిగ్గజం శరద్ పవార్‌కు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం బిగ్ షాక్ ఇచ్చింది. అజిత్ పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపీగా గుర్తిస్తూ.. గడియారం గుర్తును ఆ వర్గానికే కేటాయించింది. ఎన్సీపీ ఎవరిదనే విషయంలో గత కొంతకాలంగా ఆ పార్టీ చీలిక వర్గాలు కుమ్ములాడుకుంటున్న విషయం తెలిసిందే. ఎన్సీపీకి మొత్తంగా 53మంది ఎమ్మెల్యేలు ఉండగా.. అజత్ వర్గం చీలిక తర్వాత శరద్ పవార్ ఆ పార్టీపై క్రమంగా నియంత్రణ కోల్పోతూ వచ్చారు. ప్రస్తుతం ఆయనకు 12మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉన్నట్లు సమాచారం. ఇక.. గతేడాది ఎన్సీపీ నుంచి చీలిపోయి మెజార్టీ ఎమ్మెల్యేలతో కలిసి షిండే-బీజేపీ సర్కారుకు మద్దతు పలికిన అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన వర్గానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలూ మంత్రులయ్యారు. దీంతో ఎన్సీపీలో చీలిక ఏర్పడింది.

## పాక్‌లో పేలుళ్లు.. 26 మంది మృతి



**ఇస్లామాబాద్:** నైరుతి పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో రెండు బాంబు పేలుళ్లు బుధవారం చోటు చేసుకున్నాయి. ఈ పేలుళ్లలో 26 మంది మృతి చెందినట్లు ప్రభుత్వ ప్రతినిధి జన్ అచక్జాయ్ తెలిపారు. ఈ ఘటనలో సుమారు 24 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక అస్పత్రికి పోలీసులు తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఇక.. దేశంలో సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ రేపు (గురువారం) జరగనున్న ఈ పేలుళ్లు స్వంతంత్ర అభ్యర్థి ఎన్నికల కార్యాలయం వద్ద జరగటం గమనార్హం. మరోవైపు ఈ బాంబు దాడులకు ఎవరు బాధ్యత వహిస్తూ ప్రకటన వెల్లడించలేదు.

## కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు



**న్యూఢిల్లీ:** ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ నెల 17న హాజరు కావాలని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశించింది. అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ మద్యం కేసులో? ఈడీ ఐదుసార్లు సమన్లు జారీ చేయగా.. ఆయన డుమ్మా కొట్టిన విషయం తెలిసిందే. దీంతో ఈడీ కోర్టును ఆశ్రయించింది. లిక్కర్ స్కామ్ కేసులో విచారణ నిమిత్తం ఈడీ ఎన్నిసార్లు సమన్లు ఇచ్చినా కేజ్రీవాల్ విచారణకు హాజరవడం లేదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై బుధవారం విచారణ జరిపిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు.. ఈ నెల 17న కేజ్రీవాల్ హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉంటే.. లిక్కర్ కేసులో ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్‌లు అరెస్టయిన సంగతి తెలిసిందే. ఇక.. తనకు పంపిన సమన్లు చట్టవిరుద్ధమైనవంటూ తొలి నుంచి అరవింద్ కేజ్రీవాల్ విచారణకు హాజరు కావడం లేదు. ఇది రాజకీయ ప్రతీకార చర్యగా.. ఢిల్లీ ప్రభుత్వానికి కూలదోసేందుకు మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న యత్నంగా ఆరోపిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఈడీ విచారణకు ప్రతిగా.. పార్టీ కార్యక్రమాలకు, వ్యక్తిగత కార్యక్రమాలకు కేజ్రీవాల్ హజరవుతూ వచ్చారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. కేజ్రీవాల్‌కు కిందటి ఏడాది నవంబర్ 2వ తేదీన తొలిసారి సమన్లు పంపింది ఈడీ. అప్పటి నుంచి సమన్లు పంపిన ప్రతీసారి(నవంబర్ 2, డిసెంబర్ 21, జనవరి 3, జనవరి 19, ఫిబ్రవరి 2) ఆయన అరెస్ట్ అవుతారంటూ చర్చ తీవ్రంగా నడిచింది.

# పైసా వసూల్

**హైదరాబాద్ :** తెలంగాణలో మెడికల్ మాఫియా రెచ్చిపోతోంది. కొంత మంది కేటుగాళ్లు రక్తంతో చెలగాటం ఆడుతున్నారు. బ్లాక్ మార్కెట్ లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ప్లాస్మాను అక్రమంగా కొనుగోలు చేసి లక్షలు సంపాదిస్తున్నారు. మనుషుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియా పై ఉక్కు పాదం మోపుతున్నారు డ్రగ్ కంట్రోల్ అధికారులు. హైదరాబాద్‌లో అడ్డగోలుగా జరుగుతున్న హ్యూమన్ ప్లాస్మా దందాకు డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు చెక్ పెట్టారు. గత కొన్నేళ్ల నుండి గుట్టుచప్పుడు కాకుండా మూసాపేట్ లో హీమో సర్వీస్ ల్యాబోరేటరీస్‌లో డీసీఏ తనిఖీలు నిర్వహించి భారీగా హిమాన్ ప్లాస్మా బ్యాగుల గుర్తించి, సీరం సైతం నిల్వలను సీజ్ చేశారు. ఒక యూనిట్ రూ.700కు కొని, రూ.3,800కు మురా అమ్ముతున్నట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా మానవ రక్తం, ప్లాస్మా, సీరం నిల్వచేస్తున్న ఓ ఇంటిపై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడులు నిర్వహించారు. అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో వాటిని నిల్వచేస్తున్నట్టు గుర్తించారు. 2016 నుంచి కొనసాగుతున్న ఈ దందాకు సంబంధించి పలు కీలక వివరాలు సేకరించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోని వారికి మానవ రక్తం, ప్లాస్మా, సీరం అక్రమంగా విక్రయిస్తున్నట్టు ఆధారాలు లభించాయి.అయితే డీసీఏ అధికారులు తనిఖీల చేసిన క్రమంలో విస్తుపోయే నిజాలను చూశారు. మూసాపేట్ భవానీనగర్‌లోని ఓ రెసిడెన్షియల్ భవనంలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న హేమో సర్వీస్ ల్యాబోరేటరీస్ లో సోదాలు చేపట్టారు. భారీగా హ్యూమన్ ప్లాస్మా బ్యాగులను గుర్తించారు. అదే ఆవరణలో ఉన్న ఫ్రీజర్‌లలో సీసాల్లో నిల్వ చేసిన సీరం, మానవ రక్తం గుర్తించారు. ఆర్.రాఘవేంద్ర నాయక్ దీనిని నడుపుతున్నట్టు గుర్తించారు. రాఘవేంద్ర నాయక్ అనే వ్యక్తి స్వతహాగా ఫార్మసీ బ్యాక్ గ్రౌండ్ కలిగిన వ్యక్తి కావడంతో రక్తానికి సంబంధించిన అవగాహన ఉంది. గత ఎనిమిదేళ్లుగా ప్లాస్మాను వివిధ బ్లడ్ సెంటర్ లో నుండి సేకరిస్తున్నట్టు గుర్తించారు. అనధికారిక పద్ధతుల్లో వివిధ బ్లడ్ బ్యాంక్‌ల నుంచి రక్తం సేకరించి, దాన్నుంచి ప్లాస్మా, సీరం తీసి రీ ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నట్టు తెలిసింది. రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లో ఉన్న శ్రీకర హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, దారు ఉల్ షిఫాలోని అబిద్ అలీఖాన్ లయన్స్ ఐ హాస్పిటల్లో ఉన్న న్యూ లైఫ్ బ్లడ్ సెంటర్, కర్నూలు జిల్లా ధర్మపేటలోని భాగ్యనగర్‌లో ఉన్న ఆర్‌ఆర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు నుంచి అక్రమంగా రక్తం సేకరిస్తున్నట్టు డీసీఏ అధికారుల వద్ద రాఘవేంద్ర నాయక్ అంగీకరించారు. తెలంగాణ, ఏపీలోని పలు బ్లడ్ బ్యాంకుల నుంచి ఒక్కో యూనిట్ రక్తాన్ని 700 రూపాయలకు కొనుగోలు చేసి 3,800 వరకు విక్రయిస్తున్నట్టు కనుగొన్నారు. ఇలా రాఘవేంద్ర 2016 నుంచి ఆరువేల యూనిట్లకుపైగా రక్తాన్ని అక్రమంగా సేకరించి ప్లాస్మా, సీరం విక్రయించినట్టు డీసీఏ అధికారులు గుర్తించారు. విశాఖపట్నంలోని ఆక్టిమస్ బయోసైన్స్, హైదరాబాద్ ఐడీఏ బొల్లారంలోని క్లియాన్స్ ల్యాబ్స్, పుణేలోని క్లినోవి రీసెర్స్ ప్రై.లిమిటెడ్, బెంగళూరులోని జీ7 సినర్జీస్ ప్రై.లిమిటెడ్, మైక్రో ల్యాబ్స్, నార్విచ్ క్లినికల్ సర్వీసెస్ ప్రై.లిమిటెడ్, ఐడీఏ మల్లాపూర్‌లోని శిల్పా మెడికా లిమిటెడ్, మదీనగూడలోని జెన్‌రైస్ క్లినికల్ ప్రై.లిమిటెడ్, చర్లపల్లిలోని విమ్‌టా ల్యాబ్స్ లిమిటెడ్‌లకు విక్రయిస్తున్నట్టు గుర్తించారు. డ్రగ్ కంట్రోల్ అధికారుల సోదాల్లో భాగంగా హెచ్‌ఐవీ, ఇతర టెస్టింగ్ కిట్‌లు, పలు డాక్యుమెంట్లు స్వాదీనం చేసుకున్నరు. ఇల్లీగల్ గా డ్రగ్ మెయింటైన్ చేస్తున్న వారిపై డ్రగ్ కంట్రోల్ అథారిటీ పూర్తి స్థాయి నిఘా ఉందని డ్రగ్ సంబంధించి పర్మిషన్ తీసుకొని నిల్వ ఉంచాలని, లీగల్ గా మెయింటైన్ చేయాలని, లేకుంటే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని డ్రగ్ కంట్రోల్ అధికారులు హెచ్చరిస్తున్నారు.

# దాడులు చేస్తే..

-మొదటి పేజి తరువాయి

పరామర్శించారు. హైదరాబాద్ తార్నాకలోని టీఎస్ఆర్టీసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితితో పాటు దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. టీఎస్ఆర్టీసీ అండగా ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఇక నుంచి ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే తీవ్రమైన కఠిన చర్యలుంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారాయన. “గాయపడ్డ కండక్టర్, డ్రైవర్‌కు టీఎస్ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటుంది. ఫరూక్ నగర్ డిపో బస్సులో విధులు నిర్వర్తిస్తోన్న డ్రైవర్, కండక్టర్ పై ఇద్దరు దుండగులు విచక్షణరహితంగా దాడి చేశారు. బస్సును రోడ్డుపై ఆపి క్రికెట్ బ్యాట్ తో వారిని తీవ్రంగా కొట్టారు. ప్రజల మధ్య విధులు నిర్వర్తించే టీఎస్ఆర్టీసీ సిబ్బందిపై దౌర్జన్యం చేస్తే తీవ్రమైన కఠిన చర్యలుంటాయి. ఆర్టీసీ సిబ్బందిపై దాడులు చేస్తే ఇక ఉపేక్షించం. ఇక నుంచి రౌడీ షీట్‌లు కేసులు తెరుస్తాం” అని సజ్జనార్ హెచ్చరించారు. ఇక ఈ ఘటనపై ఫిర్యాదు చేయగానే.. హైదరాబాద్ కమిషనరేట్ దోమల్ గూడ పోలీసులు వెంటనే స్పందించారని సజ్జనార్ చెప్పారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులు మహ్మద్ మజీద్, మహ్మద్ ఖాసీంలను సోమవారం అరెస్ట్ చేశారని తెలిపారు. కాగా ఫరూక్‌నగర్ డిపోకు చెందిన 8ఏ రూట్ బస్సులో విధులు నిర్వర్తిస్తోన్న డ్రైవర్, కండక్టర్ పై ఇద్దరు దుండగులు విచక్షణరహితంగా



దాడి చేశారని, ఈ ఘటనలో కండక్టర్ రమేష్, డ్రైవర్ షేక్ అబ్దుల్‌కి గాయాలయ్యాయని టీఎస్ఆర్టీసీ ప్రకటించింది. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఈ నెల 4న జరిగిందీ సంఘటన.

# వై నాట్ 17

-మొదటి పేజి తరువాయి

మొదలుపెట్టాలనుకున్నా అభ్యర్థులు ఖరారయ్యాక చేపడితే మరింత ప్రయోజనం ఉంటుందనే ఉద్దేశంతో ఈ నెల 20 నుంచి యాత్రలను నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఎంపీ సీట్లను 5 క్లస్టర్లుగా (మూడు, నాలుగేసి సీట్లు ఒక్కో క్లస్టర్ చొప్పున) బీజేపీ జాతీయ నాయకత్వం విభజించింది.

ఎన్నికల షెడ్యూల్ వెలువడేలోగా ఈ యాత్రలను పూర్తిచేయడం ద్వారా మిగతా పార్టీల కంటే ముందే తొలివిడత ప్రచారాన్ని పూర్తిచేసినట్లు అవుతుందని భావిస్తోంది. రోజుకు రెండేసి అసెంబ్లీ నియోజకవర్గాల చొప్పున నెలాఖరుకల్లా ఆయా లోక్‌సభ క్లస్టర్లలోని అసెంబ్లీ సెగ్మెంట్లను కవర్ చేసే యోచనలో పార్టీ ఉంది. త్వరలోనే ఆయా క్లస్టర్లవారీగా రథయాత్రల నిర్వహణ కమిటీలు, ఆయా బాధ్యతల నిర్వహణకు వివిధ బృందాల ఏర్పాటు వంటివి ఖరారు కానున్నట్లు తెలిసింది.

**సంఘ్ నేతలతో కీలక భేటీ...**

ఎన్నికల కార్యాచరణ, అభ్యర్థుల ఎంపిక, ఇతర అంశాలపై చర్చించేందుకు ఆరెస్సెస్ ముఖ్య నేతలతో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శులు తరుణ్ ఛుగ్, సునీల్ బన్సల్, బీఎల్ సంతోష్ (సంస్థాగత), కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా.కె.లక్ష్మణ్, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ సోమవారం రాత్రి హైదరాబాద్‌లో సమావేశమయ్యారు.

ఈ భేటీలో రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, సంస్థాగత అంశాలు, అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట, అనంతర పరిణామాలు, లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పరివార్ క్షేత్రాలు, అనుబంధ సంఘాలతో బీజేపీ కొనసాగించాల్సిన సమన్వయం తదితర అంశాలు చర్చకొచ్చినట్లు పార్టీ వర్గాల సమాచారం. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ప్రారంభించిన గావ్ చలో, ఘర్ చలో కార్యక్రమం ద్వారా పదేళ్ల మోదీ పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి బీజేపీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వివరిస్తున్నారు.

**ఎంపీ స్థానాలను సాధించడమే లక్ష్యంగా వ్యూహం**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను సాధించడమే బీజేపీ లక్ష్యమని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి



సంజయ్ కుమార్ జోస్యం చెప్పారు. హైదరాబాద్ తమ జాగీరని ఎంఐఎం భావిస్తోందని, పాతబస్తీలోని హిందువులంతా ఓటు బ్యాంకుగా మారి బీజేపీని గెలిపించబోతున్నారని చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ సహా రాష్ట్రంలో లక్షలాది భోగస్ ఓట్లున్నట్లు ఆధారాలు సేకరించాం. అట్లాగే పెద్ద ఎత్తున ఓట్లు కూడా గల్లంతయ్యాయి. ఓటర్లను సుదూర ప్రాంతాల్లోని పోలింగ్ బూత్ లకు కేటాయించడంతో ఓటింగ్ శాతం కూడా తగ్గింది. వీటికి సంబంధించి బీజేపీ నేతలు మర్రి శశిధర్ రెడ్డి, ఆంటోనీరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బృందం అన్ని ఆధారాలతోసహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. దీనికితోడు కొత్త ఓటర్లను నమోదు చేయిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలంతా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఒక నిర్ణయానికి వచ్చారు. అన్ని సర్వేలు, జాతీయ మీడియా సంస్థలు సైతం బీజేపీ తెలంగాణలో అత్యధిక సీట్లను గెలవబోతోందని నివేదికలు కూడా ఇచ్చాయని బండి సంజయ్ స్పష్టం చేశారు. అయోధ్య దర్శనానికి వెళ్లే భక్తుల కోసం రైల్వే శాఖ ప్రత్యేకంగా రైళ్లను ప్రకటించింది. బీజేపీకి సంబంధం లేదు. భక్తులు అయోధ్య వెళ్లి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే రైలు ప్రయాణంసహా అన్ని రకాల వసతి సౌకర్యాలను కల్పిస్తూ భక్తులను ఒక్కో పార్లమెంట్ సెగ్మెంట్ నుండి రైళ్లను ప్రత్యేకంగా వేసింది. గావ్ ఛలో అభియాన్ లో భాగంగా ప్రతి నాయకుడు ఒక్కో గ్రామానికి వెళ్లి పల్లె నిద్ర చేయాలి. నగరాల్లో బస్తీ నిద్ర చేయాలి. 24 గంటలపాటు ఆ గ్రామంలో, బస్తీలో ఉండి ప్రజలతో, కార్యకర్తలతో మమేకం కావాలి. చారిత్రాక కట్టడాలుంటే సందర్శించాలి. కొత్త ఓటర్లుంటే వారితో మమేమకం కావాలి. అందులో భాగంగా హుజూరాబాద్ లోని రంగాపూర్ గ్రామంలో రాత్రి బస చేయబోతున్నారు. కాంగ్రెస్ లో చేరికలపై,ఏ రాజకీయ పార్టీ అయినా వారి మనుగడ చూసుకుంటుంది. కానీ ప్రజలు మాత్రం బీజేపీనే ఆదరిస్తున్నారు. ఎందుకంటే ఈ దేశానికి దశ దిశ చూపబోయే నాయకుడు నరేంద్రమోదీ మాత్రమేనని విశ్వసిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతల భవిష్యత్తు బాగుండాలంటే వారంతా బీజేపీలో చేరడం ఉత్తమమని సలహా ఇచ్చారు.

## కేసీఆర్‌లో భయం మొదలైంది

-మొదటి పేజి తరువాయి



కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ ప్రభుత్వం తలొగ్గింది. దొంగే దొంగ అన్నట్లు ఉంది బీఆర్ఎస్ పరిస్థితి. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ చేసిన ఘనకార్యాలను సభ ద్వారా ప్రజలకు తెలియజేస్తాం. ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించే ప్రసక్తి లేదు' అని తెలిపారు జూపల్లి.

**నీటి వాటా సాధించలేదు..**

తెలంగాణ రాష్ట్రం నీటి వాటాను కేసీఆర్ సాదించలేకపోయారని ఏఐసీసీ సెక్రటరీ వంశీచంద్ అన్నారు. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు హాజరుకాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కృష్ణా నది కింద ఒక్క ఎకరాకు కొత్తగా నీరు ఇవ్వలేదని అన్నారు.

## అమెరికాలో తెలుగు విద్యార్థులపై దాడులు.. స్పందించిన సీఎం రేవంత్



**హైదరాబాద్ :** అమెరికాలో తెలుగు విద్యార్థులపై దాడులపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన సయీద్ మజ్హర్ అలీపై నలుగురు దుండగులు దాడి చేయడం తీవ్ర కలతకు గురి చేసిందన్నారు. ఇటీవలే ఓహియోలో బీ శ్రేయాష్ రెడ్డిపై కూడా దాడి చేయడంతో అతను మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇలా వరుసగా తెలుగు విద్యార్థులపై దాడులు జరగడం ఆందోళనను కలిగిస్తుందన్నారు. తెలుగు విద్యార్థుల భద్రతపై తమ ఆందోళనను అమెరికాకు తెలపాలని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. అమెరికాతో పాటు ఇతర దేశాల్లో విద్యను అభ్యసిస్తున్న తెలుగు విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎక్కడున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## జగన్, కేసీఆర్ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారు

-మొదటి పేజి తరువాయి



ప్రాజెక్టులు కట్టి నీటిని తరలించిందని మండిపడ్డారు. ఏపీ చేపట్టిన ప్రాజెక్టులకు కేసీఆర్ అడ్డు చెప్పలేదని విమర్శించారు. మన నీళు ఏపీకి వెళుతుంటే కేసీఆర్ నిశ్శబ్దంగా ఉన్నారన్నారు. కేసీఆర్ రూ.లక్ష కోట్లు దోచుకొని కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారన్నారు. మేడిగడ్డ పూర్తిగా కూలిపోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ అంశంపై కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదు? అని ప్రశ్నించారు. అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు కూడా ప్రమాదంలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించే అంశంపై తాము ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు.

## వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై తెలంగాణ కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ ఫైర్

**విజయసాయి రెడ్డి పెద్ద అజ్ఞాని అని మండిపడ్డ దయాకర్**

**తెలంగాణ ప్రభుత్వంపై ఇంత అక్కసు ఎందుకని వైసీపీ ఎంపీకి ప్రశ్న**

**ప్రధాని మోదీ దగ్గర మార్కులు కొట్టేసేందుకే ఇలాంటి వ్యాఖ్యలని విమర్శ**

**సోషల్ మీడియా వేదికగా వీడియో విడుదల చేసిన అద్దంకి దయాకర్**

వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి రాజ్యసభలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందంటూ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నేతలు మండిపడుతున్నారు. విజయసాయి రెడ్డికి గట్టి కౌంటర్లు ఇస్తున్నారు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ కూడా స్పందించారు. విజయసాయి రెడ్డి పెద్ద అజ్ఞాని అంటూ ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ప్రభుత్వంపై తాము కూడా కామెంట్ చేయగలమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై విజయసాయి రెడ్డికి ఇంత అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఏపీలో షర్మిల వల్ల కాంగ్రెస్ పార్టీ బలం పెరుగుతుందనే ఇంత అక్కసు వెళ్లగక్కుతున్నారని అద్దంకి దయాకర్ ధ్వజమెత్తారు. రాష్ట్రం విడిపోకపోతే జగన్ ముఖ్యమంత్రి అయ్యేవాడా? అని ప్రశ్నించారు. బానిసత్వంతో మోదీని జోకడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు.

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏపీకి సమస్యలు రాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూసుకుంటారని అన్నారు. విజయసాయి రెడ్డి పెద్దల సభకు ఎలా ఎంపికయ్యారో అర్థంకావడం లేదన్నారు. ప్రధాని మోదీ దగ్గర ఎక్కువ మార్కులు పొందేందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వం కూలిపోతుందని పెద్దల సభలో ఎలా అంటారని ప్రశ్నించారు. రాజకీయంగా ఏవిధంగా సమాధానం చెప్పాలో కాంగ్రెస్ పార్టీ ఆ విధంగా సమాధానం చెబుతుందని అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన వీడియోను విడుదల చేశారు.

## 13న మొదటి బహిరంగసభ...

**నల్గొండ :** దక్షిణ తెలంగాణ లీడర్లతో బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమావేశం అయ్యారు. కేసీఆర్ ఈనెల 13 న నల్లగొండ లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు? నల్లగొండ, మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాల నుంచి ప్రజలు తరలించాలని పార్టీ నేతలకు సూచించారు. ఇదంతా పాలకులకు ప్రాజెక్ట్ లు, నీళ్ళ గురించి అవగాహన లేకపోవడం తో కేంద్రం గేమ్ స్టార్ట్ చేసిందని ఆయన అన్నారు. ప్రాజెక్ట్ లు ఆధీనం లోకి వెళితే తెలంగాణ నష్టపోతుందని, కాంగ్రెస్ నేతలకు అవగాహన లేక ఏదేదో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. డ్యాం కు సున్నం వేయాలన్న కూడా బోర్డు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఈ నెల 13న సభ నిర్వహించి తీరుతామని కేసీఆర్ అన్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్రం ఆధ్వర్యంలో పనిచేసిన కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు సాగునీటి పరిరక్షణను అప్పగించడాన్ని తీవ్రంగా నిరసిస్తూ, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించడం వల్ల కలిగే పరిణామాలపై చంద్రశేఖర్ రావు చర్చకు నాయకత్వం వహించారు. ఐఖీఓః, తద్వారా రాష్ట్ర రైతులకు కలిగే నష్టాలు. రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరిపై అనుసరించాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ తెలంగాణ సాగునీటి, తాగునీటి హక్కుల కోసం పోరాడడమే కాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన తొలినాళ్లలోనే ‘మా నీళ్లు మాకే’ (మన నీరు మనకే) అనే నినాదాన్ని నిజం చేసిందని పేర్కొన్నారు. కేంద్రం ఒత్తిడిని ఎదిరిస్తూ కృష్ణా నది ప్రాజెక్టులపై తెలంగాణ హక్కులను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కాపాడింది. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంతో రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ప్రజలకు తాగునీటి ఎద్దడి ఏర్పడుతుందని, ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తున్న కాంగ్రెస్ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం చేపడతామన్నారు.హైదరాబాద్ రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల ప్రజలకు సాగునీరు తాగునీరు అందక తిరిగి కరువుకోరల్లో చిక్కుకునే ప్రమాదం పొంచివున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాదకర మూర్ఖపు వైఖరిని తిప్పికొట్టి కృష్ణా జలాలపై ప్రాజెక్టులపై తెలంగాణకు రావాల్సిన వాటాను హక్కులను నూటికి నూరుశాతం కాపాడేందుకు ఎంతదాకనైనా పోరాడాల్సిందేనన్నారు.


# సంపాదకీయం

## ఇజ్రాయెల్‌కు ప్రయోగశాలగా గాజా!

'అక్కడ మిగిలిందేమీ లేదు' ఐరాస సహాయ సంస్థ గాజాలో పరిస్థితి గురించి తాజాగా చెప్పిన మాట ఇది. ఇజ్రాయిల్ ధ్వంసంగావించిన తమ ఆసుపత్రి చిత్రాన్ని చూపుతూ ఎక్స్‌లో వ్యాఖ్యానించింది. ఇజ్రాయిల్ నౌకల నుంచి జరుపుతున్న దాడుల కారణంగా తమ ఆహార సరఫరా వాహనాలకు ఆటంకం కలుగుతున్నదని సంస్థ డైరెక్టర్ థామస్ వైట్ పేర్కొన్నాడు. గాజాలో బందీలకు బదులుగా ఇజ్రాయిల్ జైళ్లలో ఉన్న పాలస్తీనా వాసుల విడుదల గురించి అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ మధ్య ప్రాచ్య దేశాల పర్యటనలో ఉన్నాడు. అక్టోబరు ఏడు నుంచి ఇప్పటి వరకు గాజాలో 27,478 మందిని హత్య చేసిన ఇజ్రాయిల్ 66,835 మందిని గాయపరచింది. వారిలో 70 శాతం పైగా మహిళలు, పిల్లలే ఉన్నారు. ఇరాక్, సిరియా, ఎమెన్‌లపై దాడులకు పూనుకున్న అమెరికా యుద్ధాన్ని విస్తరిస్తున్నదని భద్రతా మండలిలో రష్యా విమర్శించింది. తమ దాడులు ఆరంభం మాత్రమేనని అమెరికా అంతకు ముందు ప్రకటించింది. నాటోతో కలసి తమకు ముప్పు తలపెట్టిన ఉక్రెయిన్ మీద రష్యా ప్రారంభించిన సైనిక చర్య 713వ రోజుకు చేరుకుంది. ఎంతగా వర్షాలు పడితే అంతగా పంటలు పండుతాయని రైతాంగం, జనం మురిసిపోతారు. కానీ యుద్ధోన్మాదులకు ఎన్ని బాంబులను కురిపిస్తే అంతగా లాభాలు వస్తాయని చరిత్ర రుజువు చేసింది. అందుకే ఏక్కడో ఒక దగ్గర ఉద్రిక్తతలను రెచ్చగొట్టి యుద్ధాల వరకు కొనిపోవటం నిత్యకృత్యంగా మారింది. ఐరోపాలో ఉక్రెయిన్ సంక్షోభం, మధ్య ప్రాచ్యంలో గాజాపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండ సారమిదే. 1990 దశకంలో ప్రచ్ఛన్న యుద్ధంలో తామే గెలిచామని అమెరికా ప్రకటించుకున్నప్పటికీ వర్తమానంలో తిరిగి నాటి పరిస్థితిని అది సృష్టిస్తున్నది. దాని విదేశాంగ విధాన వైఫల్యాలు పెరుగుతున్న కొద్దీ ప్రపంచ మిలిటరీ ఖర్చు కూడా పెరుగుతున్నది. ఎనిమిది సంవత్సరాల వరుస పెరుగుదలలో 2022లో ప్రపంచ మిలిటరీ ఖర్చు 2.24 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. గత సంవత్సరం అమెరికా విదేశాలకు అమ్మిన ఆయుధాల విలువ 238 బిలియన్ డాలర్లు. ఉక్రెయిన్ సంక్షోభం ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా తేలింది. ఐరోపాలోని అనేక దేశాలు తమ వద్ద ఉన్న పాత ఆయుధాలను ఉక్రెయిన్‌కు బదిలీ చేసి కొత్తవాటిని కొనుగోలు చేస్తున్నాయి. ఐరోపా వెలుపల ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా, జపాన్, కెనడా, కతార్ తదితర దేశాలు ఎక్కువగా కొనుగోలు చేశాయి. ఆయుధాల అమ్మకం అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఉత్తేజాన్ని ఇస్తున్నది. అమెరికా ప్రభుత్వం నేరుగా అమ్ముతున్న ఆయుధాలు, మిలిటరీ సేవల విలువ 2022తో పోలిస్తే గతేడాది 51.9 బి.డాలర్ల నుంచి 80.9కి పెరిగింది. ఆయుధ వ్యాపారులు నేరుగా అమ్మిన వాటి విలువ 157.5 బి.డాలర్లు. ప్రభుత్వమే నేరుగా ఆయుధ వ్యాపారం చేస్తున్నదంటే యుద్ధాలను ప్రోత్సహించే విదేశాంగ విధానాలను మరింతగా కొనసాగిస్తున్నదనేందుకు సూచిక. ఆయుధాలను అమ్ముతూ ప్రపంచానికి ముప్పుగా పరిణమించిన రష్యాను దెబ్బ తీసేందుకే తామీపని చేస్తున్నట్లు చెప్పుకొంటున్నది. పుతిన్ దళాల నుంచి ఐరోపాను రక్షించే పేరుతో ఉక్రెయిన్‌కు 50 బిలియన్ డాలర్ల నిధులు ఇవ్వాలని ఐరోపా సమాఖ్య తాజాగా నిర్ణయించింది. అక్టోబరు ఏడున గాజాపై మారణకాండను ప్రారంభించిన ఇజ్రాయిల్ చర్య కూడా మిలిటరీ ఖర్చు, ఆయుధ విక్రయాలు పెరిగేందుకు దారి తీస్తున్నది. అమెరికా తన ఆయుధాలను ఇతర ప్రాంతాలలో నేరుగా ప్రయోగించి వాటి పనితీరును ఎలా పరీక్షిస్తున్నదో ఇజ్రాయిల్ కూడా తన ఆయుధాలు, నిఘా పరికరాలను గాజా, పశ్చిమ గట్టు ప్రాంతాలలో పాలస్తీనియన్లు ప్రయోగ సమిధలుగా వాడుకుంటున్న దుర్మార్గానికి పాల్పడుతున్నది. హైఫా నగర కేంద్రంగా ఉన్న ఎల్‌బిట్ సిస్టమ్స్ అనే సంస్థ తాను రూపొందించిన ఐరన్ స్టింగ్ అనే మోర్టార్ బాంబు ఎలా పని చేసేదీ 2021 నుంచి తన వెబ్‌సైట్‌లో ప్రచారం చేసుకుంటున్నది. గాజాలో ఇప్పుడు హమాస్‌ను అణచే పేరుతో వాటిని ప్రయోగించి చూస్తున్నారు. పట్టణ ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాల్లో కూడా నిర్ణీత లక్ష్యాలను చేరే విధంగా వీటిని తయారు చేశారు. గాజా జనసమ్మర్ధం గల పట్టణ ప్రాంతమన్నది తెలిసిందే. గురి తప్పకుండా ఇక్కడ లక్ష్యాలను చేరితే ప్రపంచవ్యాపితంగా ఎవరికి కావాల్సివస్తే వారికి అమ్మేందుకు ఈ ప్రయోగాలు చేస్తున్నారు. గతంలో ఇలాంటి ప్రయోగాల్లో మారణకాండను సృష్టించిన అనేక ఆయుధాలను ఇప్పుడు ఇజ్రాయిల్ ఎగుమతి చేస్తున్నది. అలాంటి వాటిలో ఏకంగా నలభై గంటల పాటు ప్రయాణించి నాలుగు క్షిపణులను మోసుకుపోగల ఇటాన్ అనే డ్రోన్‌ను ఇజ్రాయిల్ 2007లో గాజా పౌరుల మీద ప్రయోగించింది, అప్పుడు కూడా వీటి దాడిలో పిల్లలే ఎక్కువగా మరణించారు. ఇప్పుడు వాటిని భారీగా విక్రయిస్తున్నది. మన దేశం వందకు పైగా వీటిని కొనుగోలు చేసి అగ్రస్థానంలో ఉంది. ఇజ్రాయిల్ నుంచి ఆయుధాలను కొనుగోలు చేస్తున్న 130కి పైగా దేశాలలో కొలంబియా ఒకటి. అక్కడి అధ్యక్షుడు గుస్టావ్ పెట్రో గాజాలో జరుపుతున్న మారణకాండను ఉగ్రవాదంగా వర్ణిస్తూ ఖండించాడు. దాంతో కొలంబియాకు ఆయుధ విక్రయాలను ఇజ్రాయిల్ నిలిపివేసింది. ఆయుధ వ్యాపార ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ఆమోదించలేదు. మారణకాండ, మానవాళిపై నేరాలకు పాల్పడేవారికి ఆయుధాల విక్రయాన్ని ఆ ఒప్పందం నిషేధిస్తున్నది. అందువలన ఇజ్రాయిల్ జరిపే లావాదేవీలన్నీ రహస్యంగానే ఉంటాయి. ఎవరు, ఎవరికి అమ్మిందీ చెప్పదు, కొనుగోలు చేసిన వారు కూడా వెల్లడించరని 2019లో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకటించింది. అందువలన లావాదేవీలు ఎంత అన్నది కూడా అంచనా కష్టం. దక్షిణాఫ్రికాలో స్థానిక ఆఫ్రికన్ జాతీయులను అణచివేసిన జాత్యహంకార పాలకులకు విక్రయించింది. అవసరమైతే అణ్వాయుధాలను కూడా ఇచ్చేందుకు సిద్ధపడినట్లు బహిర్గతం కావించిన పత్రాలు వెల్లడించాయి. ఎల్ సాల్వడార్‌లో తిరుగుబాటుదార్లను అణచివేసేందుకు అక్కడి నియంతలకు నాపాం బాంబులు, ఇతర ఆయుధాలను విక్రయించింది, వాటితో 75 వేల మంది పౌరులు మరణించారు. ఎనిమిది లక్షల మంది ప్రాణాలు కోల్పోయిన రువాండా మారణకాండలో కూడా ఇజ్రాయిల్ తయారీ తుపాకులు, బుల్లెట్లు, గ్రెనేడ్‌లు వాడినట్లు తేలింది. బోస్నియా మీద దాడులు చేసిన సెర్బియాకూ, మయన్మార్ మిలిటరీ పాలకులకూ, అజర్‌బైజాన్‌కూ ఆయుధాలను విక్రయించింది. అమెరికా, ఐరోపా దేశాల మాదిరి ఎలాంటి ఆంక్షలనూ విధించదు గనుక ఇజ్రాయిల్ నుంచి ఆయుధాలను కొనుగోలు చేయాలని 2018లో నాటి ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రోడ్రిగో డుటెర్టె ప్రకటించాడు. తాజాగా సవరించిన నిబంధనల ప్రకారం ఎలాంటి అనుమతులతో నిమిత్తం లేకుండా ఎవరికైనా ఆయుధాలను విక్రయించవచ్చు. ప్రస్తుతం గాజాలో మరణించిన, గాయపడిన పాలస్తీనియన్లను పరీక్షించినపుడు కాలిన, ఇతర గాయాలను చూసినపుడు అవి ఎలా జరిగాయన్నది వైద్యులకు సమస్యగా మారింది. గతంలో ఇలాంటి వాటిని చూడలేదని చెప్పారు. దీన్ని బట్టి కొత్త ఆయుధాలను ప్రయోగించారని అనుమానిస్తున్నారు. యుద్ధం అనేక అనర్థాలకు మూలం అవుతున్నది. ప్రత్యక్షంగా ఎన్ని ప్రాణాలు పోతాయో, ఎంత మంది దిక్కులేనివారౌతారో, ఎన్ని కుటుంబాలు ఇబ్బందులు పడతాయో, ఎంత బాధ, వేదన కలుగుతుందో చెప్పలేము. పరోక్షంగా జనాల మీద ప్రత్యేకించి కష్టజీవుల మీద విపరీత భారాలను మోపుతుంది. కార్పొరేట్ మీడియా వార్తలను ఇస్తుంది తప్ప అది యుద్ధానికి వ్యతిరేకం కాదు. ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండను ఆత్మరక్షణ పేరుతో సమర్థిస్తున్న వారికి మద్దతు ఇస్తున్నది. రష్యాకు నాటో తలపెట్టిన ముప్పును మూసిపెట్టి అది జరుపుతున్న సైనిక చర్య మీద చిలవలు పలవలుగా వార్తలు ఇస్తున్నది. దీనంతటికి అమెరికా, దాన్ని సమర్ధించే దేశాల లాభాల కాంక్ష, యుద్ధోన్మాదమే కారణం. ఏ నేతా శాంతి వచనాలు వల్లించటంలో వెనుకబడటం లేదు. ఆచరణలో ఏదో ఒక సాకుతో మిలిటరీ ఖర్చు పెంచుతున్నారు. గతంలో సోవియట్ యూనియన్‌ను మాత్రమే బూచిగా చూపే వారు, ఇప్పుడు రష్యా, చైనాలను పేర్కొంటూ ఆయుధాలను మరింత ఎక్కువగా అంటగట్టేందుకు పూనుకున్నారు. 2020లో డెమోక్రటిక్ పార్టీ మిలిటరీ ఖర్చును తగ్గిస్తామని చెప్పింది. గతంలో రిపబ్లికన్ డోనాల్డ్ ట్రంప్ మాదిరి జో బైడెన్ అధికారానికి వచ్చిన తరువాత ప్రతి ఏటా పెంచి మరోసారి ఎన్నికలకు సిద్ధమౌతున్నాడు. ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ యుద్ధాలను రెచ్చగొట్టటం, ఆయుధాల వ్యాపారం, లాభాలు పిండుకోవటం మామూలే. మిలిటరీ ఖర్చు విషయానికి వస్తే 230 దేశాల్లో ఒక్క అమెరికా చేస్తున్న ఖర్చు 227 దేశాల మొత్తాని కంటే ఎక్కువ. ఆయుధాల ఎగుమతుల్లో కూడా అదే విధంగా ఉంది.

# బీసీలంటే బలమైన కులాలు

గత 30 సంవత్సరాలుగా విద్యా, ఉద్యోగాల్లో 27% రిజర్వేషన్లు కల్పిస్తున్నా, వారి ఉద్యోగితా వాటా మాత్రం 15 శాతానికి దాటలేదు. అలాగే ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలైన జ్యుడీషియరీ, లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, మీడియాలోకి బీసీలు రాకుండా అడ్డుకున్న వైనం, శతాబ్దకాలంగా (1931) కుల గణన చేయకపోవడం, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సరిగా అమలు కాకపోవడం, క్రిమిలేయర్ విధాన ఆర్థిక పరిమితి ఇలా అనేక అంశాలలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలు ఎదుర్కోవడానికి వారిని ఒక్క తాటిపైకి తెచ్చి బలంగా కూడగడుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన కాలం నుండి దేశంలో ఏర్పాటైన బీసీ కమిషన్‌లూ, అమలు కాని వాటి నివేదికలూ బీసీలకు మొదటి గుణపాఠాలు. కాలేల్కర్ లాంటి కమిషన్ ఏర్పాటు చేసి అసలు మూలమైన కులాలను గుర్తించడంలోనే అది విఫలమైందని కొట్టిపడేయడం వెనుక కుట్రలను బీసీలు అర్థం చేసుకుంటున్నారు, బీసీలకు ప్రాణవాయువు లాంటి మండల్ కమిషన్ నివేదిక 1980లో సమర్పిస్తే 1993 వరకు అమలుకు నోచుకోలేదు, మండల్ కమిషన్ సిఫార్సు చేసిన 41 అంశాల్లో ఇప్పటికి అమలవుతున్నవి మూడు అంశాలు మాత్రమే.




బీసీలు అంటే బడుగు వర్గాలు, బలహీన కులాలు అని ముద్రలేసిన అగ్రకుల పార్టీలు ఇటీవల జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఎత్తుకున్న నినాదం బీసీ నినాదమే, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దశాబ్ద కాలంగా బీసీలకు ఏం చేసిందో చెప్పుకోలేక కొత్తగా బీసీ సీఎం నినాదం ఎత్తుకుంది. బీసీ ప్రధానిని అని చెప్పుకునే మోదీనే బీసీలను ఏనాడూ పట్టించుకోలేదు. అలాంటిది ఆ పార్టీలో బీసీ ముఖ్యమంత్రి అయి తమకు ఏదో చేస్తారని నమ్మగలరా%?%? మండల్ ఉద్యమాన్ని తొక్కేసిన కమండల్ ఉద్యమాన్ని మరవగలరా...! అంత చిత్తశుద్ధి వారికి బీసీలపై ఉంటే చట్టసభల్లో బీసీల వాటా 33 శాతం స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రాబోవు లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టాలి. మహిళలకు చట్ట సభల్లో కలిపించే రిజర్వేషన్లల్లో బీసీల వాటా తేల్చాలి. దేశవ్యాప్తంగా కులగణన వెంటనే చేపట్టాలి. బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చెయ్యాలి. కులపర రిజర్వేషన్లకు క్రీమిలేయర్ పరిమితిని తొలగించాలి. దశాబ్దకాలంగా బీసీలను విస్మరించి అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ మహనీయుల విగ్రహాలని తలకెత్తుకుంది, 2014లో సమగ్ర సర్వే పేరిట గొర్రెలు, కోళ్ళ లెక్కలు కూడా తేల్చిన బీఆర్ఎస్ బీసీల లెక్కను మాత్రం తేల్చలేకపోయింది, స్థానిక సంస్థల్లో బీసీలకు 34% ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి ఆ తర్వాత 18 శాతంకి పరిమితం చేసి బీసీలను రాజకీయంగా మొదటి దశలోనే తుంచేసింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలను ధ్వంసం చేసి బీసీలను విద్యలో కూడ మొదట్లోనే తుంచేసింది, బీసీ సంక్షేమానికి కేటాయించిన నిధులలో సగం నిధులు కూడా ఖర్చు చేయకుండా విస్మరించి ఆధిక్యాన్ని కోల్పోయిన తరువాత బీసీలు గుర్తొచ్చినట్టు బీసీల బలాన్ని గుర్తించి వారితో అంటకాగాలని చూస్తుంది. ఇకనైనా బీసీలు తమ బలాన్ని తాము గుర్తించుకోవాలి, రాష్ట్రంలో జరిగిన శాసన సభ ఎన్నికలతో చర్చ వేగవంతమైనప్పటికీ, జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగ విస్తృతమైన ప్రచారం కల్పించాలి, మొదటి నుండి అన్ని అగ్రకుల రాజకీయ పార్టీలూ బీసీలపై జరిపిన కుట్రలను ప్రాచుర్యంలోకి తీసుకురావాలి, బీసీల వాటా ఎవరు తింటున్నారో సామాన్య జనాలకు వివరిస్తూ చైతన్యం దిశగా అడుగులు వేయాలి. బీసీలమంటే బలహీన కులాలం కాదు, బలమైన కులాలం అని నిరూపించాలి. రాబోవు లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తెలంగాణలో తొమ్మిది లోక్‌సభ టికెట్లు బీసీలకే కేటాయించాలి.

# విశ్వసనీయతను కోల్పోయిన నితీశ్!

మరోసారి కూటమిని మార్చి, తొమ్మిదో సారి బీహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం ద్వారా సొంతంగా రాష్ట్ర శాసనసభలో మెజారిటీ తెచ్చుకోలేకపోయినా, చివరకు అతిపెద్ద పార్టీగా ఏర్పడకపోయినా తరచూ కూటములు మార్చడం ద్వారా సుదీర్ఘకాలం ముఖ్యమంత్రి పదవిలో ఉండగలగడం ద్వారా జెడియు అధినేత నితీష్ కుమార్ విజయవంతమైన రాజకీయవేత్తగా మనుగడ సాగించగలుగుతున్నారు. అయితే, వివాదాలకు తావులేకుండా మంచి పరిపాలన అందిస్తున్నారని ప్రజలలో ఏర్పర్చుకున్న విశ్వాసాన్ని ఆయన ఈ క్రమంలో పోగొట్టుకున్నట్లు స్పష్టం అవుతుంది. రాజకీయ అవసరాలకోసం ఆయనతో పొత్తు కోసం ఎవ్వరో ఒకరు ముందుకు వస్తున్నా 'నమ్మదగిన మిత్రులు' అంటూ లేకుండా మిగిలారని చెప్పవచ్చు. దానితో లోక్‌సభ ఎన్నికల అనంతరం ఆయన రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారే అవకాశం ఉంది. సరిగ్గా సంవత్సరం క్రితం, 2023 జనవరి 30న తాను చావనైనా చస్తాగాని తిరిగి బిజెపితో జత కట్టనని స్పష్టం చేశారు. 2022లో బిజెపితో బంధం తెంచుకొని, ఆర్జేడితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత డిసెంబర్, 2022లో 2025 ఎన్నికలలో ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ నేతృత్వంలో మహాఘట్‌బంధన్ ఎన్నికలకు వెడుతుందని ప్రకటించారు. అంటే, పరోక్షంగా తన రాజకీయ వారసుడు తేజస్వి అనే సంకేతం కూడా ఇచ్చారు.మరోవంక, సరిగ్గా నెల రోజుల క్రితం నితీష్ కుమార్ కు బిజెపి ద్వారాలు శాశ్వతంగా మూసుకు పోయిన్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఒక విధంగా దేశంలో తిరుగులేని పార్టీగా బిజెపి ఉంది. అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ట అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాదరణ విశేషంగా పెరిగిందని, తాము 400 లోక్ సభ సీట్లు గెలుచుకుంటామని బిజెపి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ, ప్రాణప్రతిష్ట జరిగిన వారం రోజులకే బీహార్‌లో నితీష్ కుమార్ తో చేతులు గడపడం గమనిస్తే పూర్తి మెజార్టీపై బిజెపి కలత చెందుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఋఇండియా' కూటమి ఏర్పడినప్పటి నుండి బీజేపీలో అసహనం వ్యక్తం అవుతుంది. ఆ కూటమిలో కీలక నేతలను కేంద్ర దర్యాప్తు సంస్థలు వెంటాడుతుందనగా, మరోవంక గత పదేళ్లుగా ఉనికి కోల్పోతున్న ఎన్డీయే పరిధిని విస్తరించుకొనేందుకు విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. దక్షిణాదిగా బిజెపికి గల ఏకైక కోట కర్ణాటక చేజారడంతో దిక్కుతోచక గతంలోని ఋచేదు అనుభవాలు'ను దిగమింగి జేడీఎస్‌ను అక్కున చేర్చుకున్నారు. తమిళనాడులో సరికొత్త కూటమి ఏర్పర్చాలనే ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. రెండు తెలుగు రాస్త్రాలలో పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఇప్పుడున్న సీట్లలో 50కు పైగా కోల్పోయే ప్రమాదం కనిపిస్తుండడంతో వాటిని ఎక్కడ భర్తీ చేసుకోవాలనే ఆందోళన బయలుదేరింది.



అటువంటి సమయంలో తమతో చేతులు కలపకపోతే జెడియు చీలిపోతుందనే భయం సృష్టించి నితీష్ కుమార్‌ను అక్కున చేర్చుకున్నారు. కారణాలు ఏవైనా కావచ్చు, కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి చిన్నాభిన్నం అవుతున్నది. మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ కాంగ్రెస్ తో సంబంధం లేకుండా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. రామమందిరం కారణంగా బిజెపి బలోపేతం కావడం నితీష్ కుమార్‌కు ఆందోళన కలిగించవచ్చు. అదేసమయంలో బిజెపి సహితం నితీష్ కుమార్ లేకుండా ఎన్నికలకు వెడితే బీహార్ లో భారీ నష్టం చూడాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నట్లు స్పష్టం అవుతుంది. నితీష్ కుమార్ ఏ కూటమిలో ఉంటె ఆ కూటమికి కనీసం 20 లోక్ సభ సీట్లను గెలిపించే సత్తా ఉంది. అందుకనే బిజెపి ఆయన వెంట పడింది. 2020 అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఒక వంక తనతో పొత్తు పెట్టుకుంటూనే మరోవంక ప్రధాని మోదీకి హనుమంతుడు' మాదిరిగా మారిన చిరాగ్ పాశ్వాన్‌ను ప్రయోగించి, జెడియు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో అభ్యర్థులను పెట్టించి, అతితక్కువగా 43 స్థానాలకు పరిమితం చేయించారని నితీష్ ఆగ్రహంతో ఉన్నారు. కనీసం 25 స్థానాలను చిరాగ్ పాశ్వాన్ కారణంగా కోల్పోయారు. అదే సమయంలో తొలిసారి బీజేపీ అత్యధికంగా 74 సీట్లు గెల్చుకుంది. అతిపెద్ద పార్టీగా గెలిచినా ఆర్జేడీ కన్నా 1 సీట్ మాత్రమే తక్కువ. మరోవంక, జెడియును కట్టడి చేయడంలో విశేష పాత్ర పోషించిన పాశ్వాన్ బాబాయి పశుపతి కుమార్ పరస్ ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకున్నారు. రాజకీయంగా నితీష్ కుమార్ ను తుదముట్టించడం కోసం బిజెపి వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నట్లు గ్రహించే హడావుడిగా ఆగష్టు, 2022లో బిజెపితో బంధం తెంచుకొని, ఆర్జేడీ, కాంగ్రెస్ లతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశారు.అయితే, సామాజిక కలయికల ప్రాతిపదికన బీజేపీకి వ్యతిరేకంగా పోటీచేస్తే తాము ఓటమి చెందుతామని కనీసం ఏడుగురు జెడియు ఎంపీలు భయపడుతున్నారు. అందుకనే జెడియు ఎంపీలు, ఎంపీలలో కనీసం సగం మంది బీజేపీతో చేరకపోతే పార్టీని చీల్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. దానితో తన పార్టీని కాపాడుకొనేందుకు నితీష్ కుమార్ కు మరోసారి బిజెపితో చేతులు కలపక తప్పలేదు. అయితే, కేవలం లోక్ సభ ఎన్నికల వరకు మాత్రమే కనీసం 15 శాతం ఓట్లు ఉన్న నితీష్ కుమార్ అవసరం బిజెపికి ఉంది. ఆ తర్వాత ఏదోవిధంగా నితీష్ ను గద్దె దించి బీజేపీ వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేసేందుకు పావులు కదుపుతారు. అప్పుడు బిజెపి ఎత్తుగడలను తట్టుకోవడం నితీష్ కు సాధ్యం కాకపోవచ్చు.ఇప్పుడు బిజెపి ఎంపిక చేసిన ఇద్దరు ఉప ముఖ్యమంత్రులను చూస్తే ఆ పార్టీ ఉద్దేశ్యం వెల్లడి అవుతుంది. వారిద్దరూ నితీష్ ను రాజకీయంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వారే. రాష్ట్ర శాసనమండలిలో తలకు ఓ రిబ్బెన్ కట్టుకున్న ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిని ఉద్దేశించి ఎందుకని నితీష్ అడిగితే, ఋమిమ్ములను గద్దె దింపాలని దీక్ష చేపట్టాను. గద్దె దింపిన తర్వాతనే దానిని తీస్తాను' అని స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు ఉపముఖ్యమంత్రిగా కూడా అదే రిబ్బన్ తో కనిపిస్తున్నారు. ఇక, రెండో ఉపముఖ్యమంత్రి విజయ్ సిన్హా గతంలో బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు స్పీకర్ గా ఉంటూ ముఖ్యమంత్రి నితీష్‌ను ఎన్నో ఇబ్బందులకు సభలో గురిచేశారు. ఇప్పుడు కూడా అదే మిషన్ లో ఉన్నారని చెప్పవచ్చు.బలమైన ప్రాంతీయ పార్టీలను విచ్ఛిన్నం చేయడం ద్వారానే తాము బలం పెంచుకోగలమని పలు రాస్త్రాలలో బిజెపి వ్యూహాత్మకంగా చేస్తున్న ప్రయత్నాలలో భాగంగానే బీహార్ లో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు చొరవ తీసుకున్నట్లు కనిపిస్తుంది. ఇటువంటి ప్రయత్నాలనే తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ వంటి రాస్త్రాలలో కూడా బిజెపి చేస్తున్నది. ఇప్పటి వరకు ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న ఏ రాష్ట్రంలో కూడా బీజేపీ సొంత బలంపై ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేక పోవడం గమనార్హం. కేవలం కాంగ్రెస్ ఆధిపత్యం నెలకొన్న రాష్టాలలోని ఆ పార్టీ పుంజుకోగలుగుతున్నది.అందుకనే జేడీయూ- బీజేపీ కొత్త పొత్తు వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు కూడా ఉండదని రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ జోస్యం చెప్పారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత కొద్ది నెలలకే ఆ రెండు పార్టీలు మళ్లీ విడిపోతాయని స్పష్టం చేశారు.జేడీయూ పార్టీ కథ త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఖతం అవుతుందని మొన్నటివరకు నితీష్ మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న తేజస్వీ యాదవ్ కూడా తేల్చి చెప్పారు. 'ఒక్కటి అయితే స్పష్టంగా చెబుతున్నాను. ఆట ఇప్పుడే మొదలైంది. జరుగాల్సింది ఇంకా చాలా ఉన్నది' అని చెప్పడం గమనిస్తే ఈ కొత్త ప్రభుత్వంకు ప్రజా మద్దతు లభించే అవకాశం లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.రాజకీయంగా తన ఉన్నతికి సహకరించిన నాయకులు అందరిని దగా చేయడం ద్వారానే నితీష్ కుమార్ సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉండగలిగారు. ఆ విధంగా ఆయన దగాచేసిన నేతలలో లాలూ యాదవ్, జార్జ్ ఫెర్నాండెజ్, శరద్ యాదవ్, ఆర్ సి పి సింగ్, ప్రశాంత్ కిషోర్ వంటివారు ఉన్నారు. అందుకనే ఇప్పుడు సొంత పార్టీ నేతలే ఆయనను విశ్వసింపలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. దానితో లోక్ సభ ఎన్నికల అనంతరం రాజకీయ మనుగడ ప్రశ్నార్ధకంగా మారే అవకాశం ఉంది. ఇండియా కూటమి ఏర్పాటుకు మొదట్లో చొరవ తీసుకొని, దానితో తిరుగులేని నాయకుడిగా తనను అంగీకరించేందుకు మిగిలిన వారెవ్వరూ ఇష్టపడక పోవడం, ముఖ్యంగా తనను ప్రధాని అభ్యర్థిగా ఎవ్వరూ ప్రతిపాదించక పోవడంతో ఇప్పుడు ఆ కూటమిని చిన్నాభిన్నం చేసేందుకు బిజెపితో చేతులు కలిపారు.బిజెపి సహితం మొదటి నుండి ఒక వంక నితీష్ తో పొత్తు పెట్టుకొంటూ, మరోవంక రామవిలాస్ పాశ్వాన్ కుటుంబాన్ని ప్రోత్సహిస్తూ కపట నాటకం ఆడుతూ వస్తున్నది. గతంలో మొదటిసారి ఎల్ కె అద్వానీ సమయంలో ఆ విధంగా జరిగింది. వాజపేయి ప్రోత్సాహంతో నితీష్ తో పొత్తు పెట్టుకోగా, అద్వానీ రాంవిలాస్ పాశ్వాన్ ను ముఖ్యమంత్రి పదవి పొందవచ్చని ప్రోత్సహించి విడిగా పోటీచేసేటట్లు చేసి ఎవ్వరూ గెలవకుండా చేశారు. గత ఎన్నికలలో సహితం నితీష్ తో పొత్తు పెట్టుకొంటూనే చిరాగ్ పాశ్వాన్ ద్వారా నితీష్ కు తగినన్ని సీట్లు రాకుండా కట్టడి చేశారు. నితీష్ వ్యతిరేకులకు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించారు. దానితో జేడీయులో చాలామంది నేతలు బిజెపితో కన్నా ఆర్జేడీతో చేతులు కలిపేందుకు సుముఖంగా కనిపిస్తున్నారు. దానితో లోక్ సభ ఎన్నికల అనంతరం బీహార్ లో రాజకీయ శక్తుల పునరేకీకరణ జరిగే అవకాశం ఉంది.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



# స్థానిక వార్తలు

## యానిమల్ కేర్ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ

**వాస్తవ నేస్తం,కూకట్‌పల్లి:** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ, 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి నేడు డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండలో గల యానిమల్ కేర్ సెంటర్ ను సందర్శించి వీధి కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రక్రియ గురించి మరియు యానిమల్ కేర్ సెంటర్ విది విధానాల గురించి సిబ్బంది తో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఈ యానిమల్ కేర్ సెంటర్ లో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వాటిని వేరువేరు కెనాల్స్ లో పెట్టి నాలుగైదు రోజులు అబ్జర్వేషన్ లో ఉంచి వదిలిపెడుతున్నారని అన్నారు. యానిమాల్ కేర్ సెంటర్ ను పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందించారు. అలాగే ఇటీవల వీధి కుక్కల వల్ల జరిగిన దురదృష్టకర సంఘటనలను దృష్టిలో పెట్టుకొని సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కాశినాథ్ యాదవ్, శివరాజ్ గౌడ్, యానిమల్ కేర్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్: ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ కు చెందిన ఆటో కార్మికులు నేడు శంభీపూర్ కార్యాలయంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సంబంధిత అధికారులతో చర్చించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## గేర్జం గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా జుర్రేవార్ దీపక్ పటేల్



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** మండలంలోని గేర్జం గ్రామ మున్నూరు కాపు సంఘం కార్యవర్గాన్ని బోథ్ నియోజకవర్గ కోఆర్డినేటర్ శివన్న పటేల్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్నూరు కాపు సంఘం గేర్జం గ్రామ అధ్యక్షునిగా జుర్రేవార్ దీపక్ పటేల్, ప్రధాన కార్యదర్శి బోనాల చంద్రమోహన్, కోశాధికారిగా అసం మనోహర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జుర్రేవార్ దీపక్ పటేల్ మాట్లాడుతూ. తనపై నమ్మకంతో తనను మున్నూరు కాపు సంఘం గ్రామ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు బోత్ కోఆర్డినేటర్, ఇచ్చోడా కోఆర్డినేటర్, గ్రామ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపితం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సకాలంలో రుణాలు మంజూరు చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** అర్హులందరికీ సకాలంలో రుణాలు మంజూరు చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్. బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసెంబర్ 2023 మాసాంతపు జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు పంట అనుబంధ రుణాలు, ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్యా, గృహ రుణాలతో పాటు ఇతర ప్రాధాన్యత రుణాలను అర్హులైన పేద ప్రజలకు మంజూరు చేయాలని సూచించారు. పీఎం విశ్వకర్మ యోజన పథకం క్రింద అర్హులైన లబ్దిదారులకు యూనిట్లను మంజూరు చేయాలన్నారు. అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికలు రూపొందించి నిర్ణిత గడువులోగా రుణాలు మంజూరు చేయాలనీ అన్నారు. స్వయం సహాయక సంఘాల రుణ పరిమితిని పెంచాలని, ఇచ్చిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. బ్యాంకులు వార్షిక సంవత్సరం ముగిసే లోగా వారి లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. రైతులకు పంట, అనుబంధ రుణాలతో పాటు, డైరీ, పౌల్ట్రీ, తదితర యూనిట్లను మంజూరు చేయడం ద్వారా రైతులకు రెండు రకాల ఆర్థిక ప్రగతి పెరుగుతుందని అన్నారు. బ్యాంకుల వారీగా లక్ష్యాలు, సాధించిన ప్రగతిపై చర్చించారు. అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. వంద శాతం ఆర్థిక ప్రగతి సాధించినందుకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆర్ యం వెంకట్రామ్ రెడ్డి ని ఈ సందర్భంగా కలెక్టర్ శాలువా తో సత్కరించారు. ఈ సమావేశంలో ఎల్.డీ.ఎం ప్రసాద్, నాబార్డ్ డిఎమ్ ఎండి రవూఫ్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు, ఐటీడీఏ డిడి దిలీప్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, వివిధ శాఖల అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకు ఇబ్బందికరంగా మారిన కూకట్‌పల్లిలోని బాగ్‌అమీర్ బాయ్స్ హాస్టల్

**ప్రజల అవసరాల మధ్య హాస్టల్ ఉండడంతో అనేక ఇబ్బందులు**

**హాస్టల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని బాగ్‌అమీర్ గ్రామస్తులు డిమాండ్**



**వాస్తవ నేస్తం,కూకట్‌పల్లి:** కూకట్‌పల్లి, బాగ్‌అమీర్ లోని శ్రీ లక్ష్మి లగ్జరీ పీజీ ఫర్ మెన్స్ హాస్టల్ కారణంగా స్థానికులు రోజు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజల అవసరాల మధ్యనే, అనుమతి మించి కట్టిన బిల్డింగ్ లో పార్కింగ్ స్థలం లేకుండా హాస్టల్లో ఉన్న యువకులు తమ వాహనాలను రోడ్లమీద పెట్టి స్థానిక ప్రజలకు వచ్చే పోయే ఫ్యామిలీ మెంబర్స్ కి ముఖ్యంగా ఆడవారికి శ్రీ లక్ష్మి లగ్జరీ పీజీ ఫర్ మెన్స్ హాస్టల్ బిల్డింగ్ లోనే 1. కిరాణా స్టోర్ 2. జువెలరీ వర్క్ షాప్ 3. న్యాయవాది ఆఫీస్ కూడా ఉన్నాయి. ముఖ్యంగా 18 సంవత్సరాలు లో పడి ఉన్నవారైనా, ఆపైన ఆడవాళ్లు అయినా వాళ్ల అవసరం నిమిత్తం వెళ్లాలన్న చాలా ఇబ్బంది కలిగిస్తున్నారు. అదే కాకుండా రాత్రి వేళల్లో మద్యం సేవించి, పక్క బిల్డింగుల పైకి బిల్డింగ్ పైనుంచి కిందికి మందు బాటిల్స్ ను రోడ్డుపై విసురుతున్నారు. బిల్డింగ్ ఓనర్ ని పిలిచి హాస్టల్ మేనేజర్ ముందు మాట్లాడుతుంటే స్థానిక గ్రామ పెద్దలపై హాస్టల్లో ఉన్న యువకులు తిరగబడుతున్నారు. కాబట్టి దీనిపై స్థానిక రాజకీయ నాయకులు, పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, దీనికి సంబంధించిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాగ్‌అమీర్ గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు ఇక్కడ నుంచి హాస్టల్ ను తీసివేయాలని కోరుతూ అధికారులకు ఫిర్యాదు కూడా చేసినట్టు బాగ్‌అమీర్ గ్రామస్తులు తెలియజేశారు.

## అక్రమంగా నిర్మిస్తున్న ఫీనిసింగ్‌ను వెంటనే తొలగించాలి





**- ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ**

**వాస్తవ నేస్తం,కూకట్‌పల్లి:** 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ అంబెడ్కర్ నగర్ లో గల హిందు స్మశానవాటికలో కొందరు కబ్జాదారులు చేరి రేకులతో ఫీనిసింగ్ వేసి స్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి స్మశానవాటికను పరిశీలించి అక్రమంగా నిర్మిస్తున్న ఫీనిసింగ్ ను వెంటనే తొలగించాలని పోలీస్ శాఖ వారిని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కబ్జాదారులు ఎవరైనా సరే ఉపేక్షించేదిలేదని, వారిని చట్టపరంగా శిక్షించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ఇదే స్మశానవాటికకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించడానికి పునాది రాయి వేసి ఇనాగ్రషన్ చేశామని అన్నారు. అతి త్వరలో స్మశానవాటికకు ప్రహరి, అంతర్గత రోడ్లు, వాకింగ్ ట్రాక్ తో పాటు స్మశాన వాటికలో మొక్కలను పెంచి ఉద్యానవనం ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎల్లమ్మబండ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు భూముల పట్టాలు ఇవ్వాలి....

దారూర్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న నిరుపేద కుటుంబాల కు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ లు మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా సర్వేనెంబర్ 39 లో రుద్రారం గ్రామానికి చెందిన పలువురు పేదలు ప్రభుత్వ ఫారెస్ట్ భూములలో సాగులో ఉన్నారు.. గతంలో అనేకసార్లు ఫారెస్ట్ అధికారులు సర్వేలు నిర్వహించారు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు కానీ నేటికి ఇవ్వలేదు . ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైన పేద కుటుంబాలకు సాగుభూమి పట్టాలు ఇప్పించి న్యాయం చేయాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనేక మాటలు చెప్పి సెంటు కూడా భూమి కూడా పంచలేదు ఈ ప్రభుత్వమైన మండలం పరిధిలోని గ్రామాలలో సాగులో ఉన్న నిజమైన పేదలకు పట్టాల పంపిణీ చేయాలని కోరారు.



గ్రామాలలో రోడ్లు డ్రైనేజీ మంచినీళ్ల సౌకర్యం వీధిలైట్ల సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలను ఏర్పాటుకు అధికారులు శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉలేందర్ శ్రీనివాస్ రాజు అనిల్ కుమార్ ప్రవీణ్ కుమార్ రవికుమార్ లాలయ్య రవీందర్ శ్రీకాంత్ రాజు పులేందర్ నవీన్ అషయ్య శేకర్ , అనిల్ మైకేల్ అనంతి చంద్రయ్య నర్సింలు తదితరులు పాల్గొన్నారు

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



# స్థానిక వార్తలు

## కాలనీలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి

### - స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ మోతీరాం




**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** గ్రామంలోని అన్నికాలనీలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని లోకేశ్వరం మండలంలోని అర్లి గోడిసెర గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, తాసిల్దార్ మోతీరాం సూచించారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలోని అన్నివార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలకిషన్, ఎంపీటీసీ కథం దత్తు పటేల్, కారగిరి గంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్ అంజన్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి గంగాధర్, తదితరులు ఉన్నారు.

## రుణమేళకు అపూర్వ స్పందన



వాస్తవ నేస్తం,బోనకల్: సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రారంభించాలనే వారి కోసం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి నిమ్స్ మేలో బుధవారం రుణమేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఔత్సాహికుల నుండి అపూర్వ స్పందన లభించింది. ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:00 వరకు జరిగిన అవగాహన కార్యక్రమంలో ప్రాజెక్టు నివేదిక తయారీ, రుణం పొందే ప్రక్రియ, వాటికి అవసరమైన పత్రాలు తదితర అంశాలను కోలంకషంగా వివరించారు. ప్రముఖ ప్రభుత్వ రంగ ప్రైవేటు బ్యాంకు ప్రతినిధులు ఈ రుణమేళాలో పాల్గొన్నారు. ఈ యొక్క అవకాశాన్ని గ్రామీణ ప్రాంత యువత సద్వినియోగం చేసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిమ్స్ మేలో అసోసియేటెడ్ ఫ్యాకల్టీ మెంబర్ స్వప్న, కోఆర్డినేట్ నిమ్స్ మే అధికారులు దిబ్బేందు చౌదరి, కోటేశ్వరరావు పలువురు, పారిశ్రామికవేత్తలు, పలు బ్యాంకుల చీఫ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కల్లంలో ఆరబోసిన మిర్చి చోరీ

### రూ.1.50 లక్షల విలువైన మిర్చిని దొంగలించిన దుండగులు



**వాస్తవ నేస్తం,వైరా:** మండలంలోని విప్పలమడక గ్రామంలో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు 7 క్వింటాళ్ల మిర్చిని చోరీ చేశారు.విప్పలమడక గ్రామానికి చెందిన రైతు చెరుకూరి కృష్ణారావు తనకున్న నాలుగు ఎకరాల మెట్ట పొలంలో మిర్చి పంటను సాగు చేస్తున్నాడు.గత కొద్ది రోజులుగా మిర్చి కాయలను కూలీలతో రైతు కృష్ణారావు కోపిస్తున్నారు.అయితే అర్ధరాత్రి సమయం లో పొలంలో ఏర్పాటు చేసుకున్న కల్లంలో మిర్చిని కుప్పగా పోసి పట్టాకప్పారు.ఆ కుప్ప లోని సుమారు 7 క్వింటాలు మిర్చిని గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి అపహరించారు.ఉదయం పొలం కు వెళ్లిన రైతు మిర్చి చోరీ జరిగిన విషయాన్ని గుర్తించారు వైరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు సుమారు రూ.1.50.లక్షల విలువైన మిర్చి చోరీకి గురైందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## నిత్యవసర సరుకుల పంపిణీ




**వాస్తవ నేస్తం,వైరా:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదకు నిత్యవసర సరుకులు ను లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో అందించారు మిట్టపల్లి నాగేశ్వరరావు అరుణ మనవడు విజయ్ సౌమ్య కుమారుడు ఉదయ్ కుశల్ పుట్టినరోజు పురస్కరించుకొని నిత్యవసర సరుకులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ అబ్బురి రమేష్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు మిట్టపల్లి సత్యంబాబు చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచులదే పాత్ర కీలకం



వాస్తవ నేస్తం,లోకేశ్వరం: గ్రామాభివృద్ధిలో సర్పంచులదే పాత్ర కీలకం అని పలువురు అన్నారు. ఇటీవల పదవి విరమణ చేసిన గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులను మండలంలోని కనకాపూర్ గ్రామస్తులు సన్మానించారు. గ్రామ మాజీ సర్పంచ్ సాలయి నరేష్, ఉప సర్పంచ్ నరసయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి చెందితేనే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తద్వారా దేశంలో అభివృద్ధి సాధ్యమన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సర్పంచ్ గ్రామాలలో ప్రాథమిక అవసరాలైన విద్య, వైద్యం తాగునీరు, సాగునీరు మురికి కాలువలు కరెంటు సరఫరా, పారిశుధ్యం తదితరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారని తెలిపారు. 5 సంవత్సరాల పాటు ప్రజలతో మమేకమై గ్రామాలకు సేవలందించిన సర్పంచ్ ఎంపిటిసి వార్డు మెంబర్ల సేవలు మరిచిపోలేనివని భవిష్య త్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. పార్టీలు పద వులు శాశ్వతం కావని, రాజకీయాలకతీతంగా పరస్పరం ఒకరికొకరు సహకరించుకొని ప్రజల క్షేమం, గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఎంపిటిసి తోట ఇంద్ర గంగాధర్, పంచాయతీ కార్యదర్శి సుప్రియ, వార్డు నెంబర్లు ఫీల్డ్ అసిస్టెంట్ క్యమ అంజయ్య, పలు సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.


# రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

### - మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఏఐటీయూసీ వినతి



**వాస్తవ నేస్తం,ఖమ్మం:** గత 16 సంవత్సరాలుగా నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను భేషరతుగా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెవిన్యూ శాఖ మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణా రెండవ ఏఎన్ఎం యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు మాట్లాడుతూ.. గత 16 సంవత్సరాల నుండి రెండవ ఏఎన్ఎంలు కాంట్రాక్ట్ బేసిస్ లో పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు మారుతున్న వీరి మాత్రం మారటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ కాలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిదులకు ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకునే నాధుడే లేకపోయారన్నారు. గత ప్రభుత్వ కాలంలో సమస్యల పరిష్కారం కోసం గత సంవత్సరం 16వ తేదీ నుండి సెప్టెంబర్ ఒకటవ తేదీ వరకు సమ్మె చేస్తే ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని ఆయన గుర్తు చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం కొరకు విడుదల చేసిన జీవో నెంబర్ 16 లో కూడా వీళ్ళను చేర్చలేదని, మేము చేర్చాలని విన్నవించిన ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలోనైనా వీరి సమస్యలు పరిష్కారం కావాలని వారు కాంక్షించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అందజేయగా నా ఆడబిడ్డలు చల్లగా ఉండాలని తాను కోరుకున్నట్లు ప్రభుత్వం ఏర్పడి ఎన్నో రోజులు కాలేదని కొన్ని రోజుల తర్వాత తానే స్వయంగా యూనియన్ నాయకులకు కబురు పంపుతామని తెలిపారని ఆయన అన్నారు. జీతాల విషయమై ప్రస్తావించగా ఇకనుండి రెగ్యులర్ ఎంప్లాయిస్ తో పాటు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జీతాన్ని విడుదల చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో రెండవ ఏఎన్ఎంలు రెగ్యులర్ అవుతారన్న ఆశ తమకుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ, రెండో ఏఎన్ఎం నాయకురాలు నాగమణి, శైలజ, భవాని, ఉమా, తమ్మిశెట్టి నాగమణి, బైరోజు శైలజ, పద్మావతి, లక్ష్మి ప్రసన్నా, రహీమ్ భీ, కావ్య, శారదా, తదితరులు పాల్గొన్నారు.

# మల్లు అనంతరాములుకి ఘన నివాళులర్పించిన మల్లు భట్టి విక్రమార్క దంపతులు




**వాస్తవ నేస్తం,వైరా:** మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. స్వగ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో బట్టి విక్రమార్క దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తన సోదరుడు దివంగత నేత మాజీ పిసిసి అధ్యక్షులు మాజీ ఎంపీ మల్లు అనంత రాములు వర్ధంతి కార్యక్రమం సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క దంపతులు ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు స్నానాల లక్ష్మీపురం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతర శివపార్వతుల కళ్యాణం ఉత్సవాలకు అన్ని శాఖల అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరారు స్నానాల లక్ష్మీపురం నుంచి వైరా వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రధాన రహదారిని పరిశీలించి రహదారిని మహాశివరాత్రి వరకు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్ బొర్రా రాజశేఖర్ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి పొదిలి హరినాథ్ చెరుకూరి కిరణ్ కర్నాటి హనుమంతరావు నూతి సత్యనారాయణ మల్లు రామకృష్ణ దొడ్డ పుల్లయ్య లోకేష్ యాదవ్ దొబ్బల సౌజన్య పమ్మి అశోక్ ఏదునూరి సీతారాములు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ శిబిరం ప్రారంభం



వాస్తవ నేస్తం,ఏర్గట్ల: ఫిజియోథెరపీ కేంద్రాన్ని ఏర్గట్ల మండల కేంద్రంలో ప్రారంభిస్తున్నట్లు ఐఈఆర్పీ మధుశేఖర్ సేన బుధవారం తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్లో చలన సామర్థ్యలు పెంచుతామని పేర్కొన్నారు. చలన సామర్థ్యం లేని పిల్లలకు ఈ ఫిజియోథెరపీ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో శివచరణ్, ప్రధానోపాధ్యాయులు కృష్ణచారి, బాలయ్య, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..


# స్థానిక వార్తలు

## రైతు సమస్యలపై చిత్రం నిర్మించడం అభినందనీయం



**వాస్తవ నేస్తం,కోదాడ:** దేశానికి అన్నం పెట్టే రైతుల సమస్యలు ప్రజలందరికీ అర్ధమయ్యేలా వెబ్ సినిమా నిర్మించడం అభినందనీయమని కోదాడ ఎంపీపీ మల్లెల రాణి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శ్రీ శ్రీనివాస ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై రోడ్డవేని. శ్రీనివాస్ నిర్మాణ సారధ్యంలో తిరుప్ ఎర్రుల దర్శకత్వంలో నిర్మిస్తున్న మనస్ఫూర్తిగా వెబ్ సినిమా ఆడియో పాటలను వారి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోదాడకు ప్రాంతానికి చెందిన కళాకారులు సందేశాత్మకమైన చిత్రాలను నిర్మిస్తూ ప్రజలందరి ఆదిరాబిమానాలు పొందడం పట్ల చిత్ర బృందం యూనిట్ సభ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు. కాగా ఈ సినిమాలో హీరోలుగా విజేత సాయి, నాని ప్రతాప్, హీరోయిన్ గా భార్గవ ప్రియా నటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నటీ నటులుగా సంపేట వెంకట్, కంది బండ ఉపేందర్ రావు, కన్నెబోయిన సత్యనారాయణ, దేవరకొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు





**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సదాశివపేట మండల వనరుల కేంద్రంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి అంజయ్య తెలిపారు. పెయింటింగ్, కవిత్వం, పాటలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. మొదటి, రెండు స్థానంలో వచ్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏంఈఓ మాట్లాడుతూ.. పోటీలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఈ నెల 9వ తేదీన జిల్లా సైన్ సెంటర్ లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ రుద్రప్ప, సిఆర్పిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ లింగ బలిజ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సమాజం అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పురపాలక సంఘం చైర్ పర్సన్ పిల్లోడి జయమ్మ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వీరశైవ లింగ బలిజ కుల బాంధవులు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ కుల బాంధవులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘము ఉపాధ్యక్షులు సంగుశెట్టి, కోశాధికారి రవీందర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం: తుమ్మలపల్లి పృథ్వీరాజ్.



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట పట్టణ పరిధిలోని పత్తి కొనుగోలు కేంద్రాలను నేటి నుండి ప్రారంభించడం జరుగుతుందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ మంజీరా రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ అన్నారు. బుధవారం మంజీరా రైతు సమాఖ్య కార్యాలయంలో రైతుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని తాము పండించిన పత్తి పంటను విక్రయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమైక్య నాయకులు వెంకట్ రావు, రవీందర్ జాలిల్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభం కానున్న పోలీసు కానిస్టేబుల్స్ ట్రైనింగ్

### కొనసాగుతున్న మెడికల్ ప్రక్రియ

### ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ ఏర్పాటులను పరిశీలించిన ఎస్పీ చెన్నూరి రూపేష్





**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ చిద్రుప్పలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక మండలి చేపట్టిన పోలీసు రిక్రూట్మెంట్ లో భాగంగా పోలీసు కానిస్టేబుల్స్ గా ఎంపిక కాబడిన, సివిల్, ఎఆర్ పోలీసు కానిస్టేబుళ్లకు బేసిక్ ట్రైనింగ్ త్వరలో ప్రారంభం నేపద్యంలో జిల్లా ఎస్పీ డిటిసి(జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్) ప్రిన్సిపల్ రాములు నాయక్, అదనపు ఎస్పీ, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. డిటిసి నందు శిక్షణ పొందనున్న స్టైఫండరీ క్యాడేట్ ట్రైనీ పోలీసు కానిస్టేబుల్స్ కు ఉండవలసిన కనీస వసతుల గురించి, లా క్లాస్ ల నిర్వహణ, గ్రౌండ్ సిబ్బంది తదితర అంశాల గురించి అధికారులతో చర్చించారు. ట్రైనీ పోలీసు కానిస్టేబుల్స్ కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతం ఎస్పీ జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించి, ట్రైనీ పోలీసు కానిస్టేబుల్స్ శిక్షణ పొందనున్న గ్రౌండ్, క్లాస్ రూమ్స్, బారెక్స్, డైనింగ్ హాల్ బాత్ రూమ్స్ తదితర వసతులను ఎస్పీ ప్రత్యేక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డియస్పి రమేష్ కుమార్, సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, సంగారెడ్డి రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్, సంగారెడ్డి సబ్-డివిజన్ ఎస్ఐ లు, డిటిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి - జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్






**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** 35వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కారంచుకొని, ఎల్ అండ్ టీ వారు కంకోల్ టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, సురక్షితంగా ప్రయాణించి గమ్య స్థానాలను చేరాలని సూచించారు. ఎస్పీ స్వయంగా వాహన దారులకు రోడ్డు సేఫ్టీ గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్స్ సీట్ బెల్ట్ దరించాలని అన్నారు. వాహన దారులకు గులాబీ పువ్వు అందించి, ట్రాఫిక్ నిబంధనలు పాంటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ టోల్ ప్లాజా ప్రాజెక్ట్ హెడ్ రాజేష్ విచారే, మేనేజర్ విజేందర్ రెడ్డి, సంగారెడ్డి డీఎస్పీ రమేశ్ కుమార్, కొండాపూర్ ఇన్స్పెక్టర్ చంద్రయ్య, మునిపల్లి ఎస్సై సురేష్, టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి



వాస్తవ నేస్తం,సంగారెడ్డి: విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించే విధంగా అసెంబ్లీలో ప్రస్తావించాలని సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను ఎస్ఎఫ్ఐ నాయకుల ఆధ్వర్యంలో వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. విద్యాభివృద్ధి కోసం విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని అన్నారు. కొఠారి కమిషన్ చెప్తున్న ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరొచ్చినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ రాష్ట్రంలో 14 లక్షల మంది పైన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ మీద ఆధారపడి చదువుతున్న విద్యార్థులు ఉన్నారు కాబట్టి ప్రభుత్వాలు అరకొరగా నిధులు కేటాయించడంతో విద్యార్థులకు సమయానికి స్కాలర్షిప్లు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవితేజ, గౌడ్ వాణి, తదితరులు ఉన్నారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కారిని కలిసిన ముధోల్ ఎమ్మెల్యే



**వాస్తవ నేస్తం,ముధోల్:** కేంద్ర మంత్రి నితిన్ గడ్కారిని ఢిల్లీలో బుధవారం ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. జాతీయ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గానికి పలు అభివృద్ధి పనులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: సైబర్ క్రైమ్ డీస్పీ రఘు




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సైబర్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డీస్పీ రఘు అన్నారు. బుధవారం సైబర్ జాగరుకత దివాస్ ను పురస్కరించుకొని సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విధ్యార్థులకు సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడంచారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు రోజురోజుకు పెరిగిపోతున్నారని, సైబర్ నేరాలకు గురి కాకుండా ఉండేందుకు విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆన్లైన్లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, డబ్బులు ఫ్రీ గా వస్తున్నాయి అంటే దాని వెనక ఏదో మోసపూరిత కుట్ర దాగి ఉందని గుర్తించాలన్నారు. సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే 1930 కాల్ చేసిగాని, ఎన్.సీ.ఆర్.బీ https://www.cybercrime.gov.in పోర్టల్ నందు గాని రిజిస్టర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డియస్పి రఘు, ఇన్స్పెక్టర్ రవి, సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, సైబర్ క్రైమ్ సిబ్బంది రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

## పదవికే విరమణ.....ప్రజా సేవకు కాదు.

హైదరాబాద్... పల్లె ప్రగతి ఫలాలు పల్లెలకు చేర్చారు.స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దారు. ప్రపంచాన్ని వణికించిన కరోనాను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు.మీ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలను రక్షించారు. నర్సరీలు, డంపింగ్ యార్డులు,పల్లె ప్రకృతి వనాలు,ట్రాలీలు,ట్యాంకర్లు,ట్రాక్టర్లు, వైకుంఠ దామాలు,క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటి హరిత విప్లవానికి నాంది పలికారు. సకల సౌకర్యాలు కల్పిస్తూ గ్రామాల భవిష్యత్తుకు బాటలు వేశారు....గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా తీర్చిదిద్దారు. ఐదేళ్ల పదవి కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకుంటున్న సర్పంచ్లకు,ఉప సర్పంచ్లకు,వార్డు సభ్యులకు అభినందనలు.




# దళం, సైన్యం కాదు దేశం వచ్చినా ఆపుతా..

టాలీవుడ్ హీరో రవితేజ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం ఈగల్  కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. అనుపమ పరమేశ్వరన్, కావ్య థాపర్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని 2024 ఫిబ్రవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ అధికారికంగా ప్రకటించారని తెలిసిందే. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషనల్ ఈవెంట్స్‌తో బిజీగా ఉన్నారు రవితేజ అండ్ టీం. తాజాగా ఈగల్ ట్రైలర్‌ను లాంఛ్ చేశారు. ఇవాళ మాస్ మహారాజా రవితేజ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మూడో సాంగ్ ను కూడా లాంఛ్ చేశారు.ఈ పాటను కంపోజిషన్‌లో జార్జినా మాథ్యూ స్వయంగా రాసి పాడారు. ఈగల్ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన పోస్టర్లు, స్టైలిష్ లుక్, ట్రైలర్ అప్‌డేట్ లుక్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. విషం మింగుతాను.. విశ్వం తిరుగుతాను.. ఊపిరి ఊదుతాను.. కాపలా అవుతాను.. విధ్వంసం నేను.. విధ్వంసాన్ని ఆపే వినాశనం నేను.. అంటూ సాగే డైలాగ్స్ తో కట్ చేసిన ఈగల్ ట్రైలర్.. సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. విధ్వంసం నేను.. విధ్వంసాన్ని ఆపే వినాశనం నేను.. అంటూ రవితేజ లాంగ్ హెయిర్, గడ్డంతో బ్లాక్ స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని.. ముందున్న టేబుల్‌పై మోడ్రన్ గన్స్ కనిపిస్తూ.. మరోవైపు మంటలు చెలరేగుతున్న ఓ ఇంటి ముందు పిస్తోల్ పట్టుకుని ఉన్న కాన్సెప్ట్ పోస్టర్ ఈగల్ విధ్వంసం ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు.

# ఆ విరామం నాకు మేలే చేసింది



'ఏక్ మినీ కథ', 'బిచ్చగాడు 2' సినిమాలతో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించిన నటి కావ్య థాపర్. ఇప్పుడామె రవితేజకు జోడీగా 'ఈగల్'లో సందడి చేయనుంది. కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. అనుపమ పరమేశ్వరన్ మరో నాయిక. ఈ సినిమా ఈ నెల 9న విడుదల కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో మంగళవారం విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది కావ్య. "ఈగల్' నా కెరీర్‌లోనే చాలా పెద్ద అవకాశం. నా తొలి బాలీవుడ్ సినిమా 'మిడిల్ క్లాస్ లవ్' చిత్రీకరణ సమయంలో నేను ఈ కథ విన్నా. దర్శకుడు కార్తీక్ ఈ స్క్రిప్ట్‌ను తీర్చిదిద్దుకున్న తీరు చాలా కొత్తగా అనిపించింది. అలాగే రవితేజతో తెర పంచుకునే గొప్ప అవకాశం అనగానే సంతోషంగా అనిపించింది. అందుకే కథ విన్న వెంటనే దీంట్లో నేను కచ్చితంగా భాగమవ్వాలని నిర్ణయించేసుకున్నా. ఆ మరుసటి రోజే హైదరాబాద్‌కు వచ్చి లుక్ టెస్ట్‌లో పాల్గొన్నా. అది అందరికీ నచ్చడంతో ఈ సినిమాతో నా ప్రయాణం మొదలైంది"."ఈ చిత్రంలో యాక్షన్.. రొమాన్స్ చాలా వినూత్నంగా ఉంటాయి. కచ్చితంగా ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు. ఇందులో నా పాత్ర పేరు రచన. తనకు జీవితంలో బోలెడన్ని వినూత్నమైన లక్ష్యాలుంటాయి. అలాగే తనకొక అద్భుతమైన ప్రేమకథ ఉంటుంది. ఇక దీని గురించి ఇంతకంటే ఎక్కువ చెప్పకూడదు (నవ్వుతూ). తెరపై నాకు.. రవితేజకు మధ్య కెమిస్ట్రీ చాలా విభిన్నంగా ఉంటుంది. అది తప్పకుండా అందరికీ నచ్చుతుంది. సినిమా చాలా బాగా వచ్చింది. రవితేజ.. దర్శకుడు కార్తీక్.. మా చిత్ర బృందమంతా దీనిపై చాలా నమ్మకంగా ఉన్నాం. ఇది ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందిస్తుంది". "ఈ సినిమా నాకొక అందమైన ప్రయాణం లాంటిది. పోలాండ్, లండన్.. ఇలా విదేశాల్లోని పలు అద్భుతమైన ప్రదేశాల్లో అంతర్జాతీయ స్థాయిలో చిత్రీకరణ జరిపారు. ఈ ప్రయాణాన్ని నేను చాలా ఆస్వాదించా. నా వరకు నా పాత్రకు వందశాతం న్యాయం చేశానని నమ్ముతున్నా. రచయిత మణి ఈ సినిమా చూసి 'అద్భుతంగా చేశారు. తెరపై కావ్య కాకుండా రచన కనిపించింద'న్నారు. ఆ ప్రశంస నాకెంతో తృప్తినిచ్చింది".

# రెమ్యూనరేషన్‌పై రష్మిక కామెడీ



స్టార్ హీరోలు, హీరోయిన్ల పారితోషకాల గురించి మీడియాలో, సోషల్ మీడియాలో ఎప్పుడూ చర్చ జరుగుతూనే ఉంటుంది. ఒక పెద్ద హిట్ పడగానే పారితోషకాలు పెరిగిపోయినట్లు వార్తలు హల్‌చల్ చేస్తుంటాయి.అందులో కొన్ని నిజాలుంటాయి. కొన్ని కేవలం ఊహాగానాలుగానే ఉంటాయి.ఇటీవలే సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా బాలీవుడ్ మూవీ యానిమల్‌తో ఘనవిజయాన్నందుకుంది. దీంతో ఆమె రెమ్యూనరేషన్ ఒక్కసారిగా పెరిగిపోయినట్లు వార్తలు వచ్చాయి. ఆమె పారితోషకంగా 4 కోట్లు దాటిపోయినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై రష్మిక సరదాగా స్పందించింది. తన పారితోషకం గురించి మీడియాలో వస్తున్న వార్తలను తాను సీరియస్‌గా తీసుకోవాలనుకుంటున్నట్లు ఆమె వ్యాఖ్యానించడం విశేషం.నేను పారితోషకం పెంచానని ఎవరు చెప్పారు. ఈ వార్తలు చూసి ఆశ్చర్యం కలుగుతోంది. ఐతే ఈ విషయాన్ని నేను కన్సిడర్ చేయాలనుకుంటున్నా. రెమ్యూనరేషన్ ఎందుకు పెంచారని నిర్మాతలు ఎవరైనా అడిగితే.. మీడియా అలానే చెప్పింది కాబట్టి దానికే కట్టుబడాలనుకుంటున్నట్లు చెబుతా అంటూ స్మైల్ ఎమోజీలు జోడించి కామెంట్ చేసింది రష్మిక. మరోవైపు రష్మిక రెస్పాన్స్ చూసి నిర్మాత ఎస్కేఎన్ కూడా సరదాగా స్పందించాడు. రష్మికతో తాము తీస్తున్న గర్ల్ ఫ్రెండ్ మూవీని ఈ ఆర్టికల్ రావడానికి ముందే మొదలు పెట్టడం సంతోషంగా ఉందని అతను వ్యాఖ్యానించాడు. ఈ జోక్స్ పక్కన పెడితే ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో మంచి డిమాండ్ ఉన్న హీరోయిన్లలో రష్మిక ఒకరు. ఆమె ఈ ఏడాది పు ష్ప-2 లాంటి భారీ మూవీతో రా బోతోంది. ఇంకో అరడజను దాకా సినిమాలు తన చేతిలో ఉన్నాయి.

# అడివిశేష్ 'జీ 2'లో విలన్‌గా బాలీవుడ్ నటుడు?



టాలీవుడ్ యాక్టర్ అడివిశేష్ నటిస్తున్న తాజా చిత్రం 'జీ 2' 2018లో శేష్ హీరోగా శశి కిరణ్ టిక్కా తెరకెక్కించిన 'గూఢచారి' బాక్సాఫీసు వద్ద హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకి కొనసాగింపుగా 'జీ2' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు వినయ్ కుమార్ దర్శకత్వం వహించనుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమాలో విలన్ రోల్‌కు సంబంధించి ఒక సాలిడ్ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీలో విలన్‌గా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ కనిపించబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఇమ్రాన్ హష్మీ మరోవైపు పవన్ కళ్యాణ్ ఓజీలో విలన్‌గా టాలీవుడ్ అరంగేట్రం చేయబోతున్నాడు. ఇక ఈ బ్లాక్‌బస్టర్ సీక్వెల్‌లో అడివిశేష్‌కు జోడీగా బాలీవుడ్ స్టార్ నటి బనితా సంధు నటించనుంది. బనితా సంధు బాలీవుడ్ మూవీ అక్టోబర్ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా 'జీ2' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నది. ఇక ఈ సీక్వెల్‌ను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై టీవీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com